
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 33 | ది. 3-5-2026 | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 33 | Date : 3-5-2026 | Sunday | Pages : 8 | Rs.1/- |


## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు సీఎం చంద్రబాబు పరామర్శ



**హైదరాబాద్, మే 2 (వార్తాప్రభ) :** ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరామర్శించారు. ఇటీవల పవన్ కళ్యాణ్‌కు సర్జరీ జరగడంతో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో పవన్ కళ్యాణ్‌ను ముఖ్య మంత్రి చంద్రబాబు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. తగిన విశ్రాంతి తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. చంద్రబాబు నాయుడు కి పవన్ కళ్యాణ్,ఆయన సతీమణి అనా కొణిదెల స్వాగతం పలికారు

## ఏప్రిల్‌లో ఏపీ ఖజానాకు పన్నుల పంట.

- ఏప్రిల్ నెలలో రికార్డు స్థాయిలో రూ.5,543 కోట్ల పన్నుల వసూళ్లు
- జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత ఇదే అత్యధిక నెలవారీ ఆదాయం
- గతేడాది ఏప్రిల్‌తో పోలిస్తే 12.08 శాతం వృద్ధి నమోదు




**అమరావతి, మే 2 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌లో పన్నుల వసూళ్లు సరికొత్త రికార్డు సృష్టించాయి. 2026 ఏప్రిల్ నెలలో రాష్ట్ర ఖజానాకు ఏకంగా రూ. 5,542.7 కోట్ల ఆదాయం సమకూరింది. జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత ఒకే నెలలో ఈ స్థాయిలో ఆదాయం రావడం ఇదే తొలిసారి. గతేడాది ఏప్రిల్‌లో వసూలైన రూ. 4,946 కోట్లతో పోలిస్తే ఇది 12.08 శాతం అధికం కావడం గమనార్హం. ఈ గణనీయమైన వృద్ధికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడమే కీలక కారణమని రాష్ట్ర పన్నుల చీఫ్ కమిషనర్ అహ్మద్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత డేటా విశ్లేషణ, యూపీఐ లావాదేవీల పర్యవేక్షణ, డిస్కమ్‌ల డేటాతో జీఎస్టీ రిజిస్ట్రేషన్ల ధ్రువీకరణ వంటి సంస్కరణలు సత్ఫలితాలు ఇచ్చినట్లు ఆయన వివరించారు. పన్నుల లీకేజీని అరికట్టి, పన్ను పరిధిని విస్తరించడంలో ఈ విధానాలు ఎంతో దోహదపడ్డాయని పేర్కొన్నారు. విభాగాల వారీగా చూస్తే... నికర జీఎస్టీ వసూళ్లు 6.83 శాతం వృద్ధితో రూ. 3,796.91 కోట్లకు చేరాయి. పెట్రోలియంపై వ్యాట్ వసూళ్లలో ఏకంగా 26.72 శాతం వృద్ధి నమోదై, రూ. 1,613.36 కోట్లుగా ఉంది. ఇక వృత్తి పన్ను ద్వారా రూ. 42.9 కోట్లు సమకూరాయి. మొత్తం మీద గతేడాది ఏప్రిల్‌తో పోలిస్తే ఈసారి రూ. 598 కోట్ల అదనపు ఆదాయం ప్రభుత్వానికి లభించింది.

## జీఎన్ నాయుడు పార్థివ దేహానికి సీఎం చంద్రబాబు నివాళులు



**హైదరాబాద్,మే 2 (వార్తాప్రభ) :** పారిశ్రామిక వేత్త, రీజెన్సీ గ్రూప్ అధినేత జీఎన్ నాయుడు పార్థివ దేహానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళులర్పించారు. హైదరాబాద్‌లో వారి నివాసానికి వెళ్లి జీఎన్ నాయుడుకు నివాళులర్పించారు. తెలుగు ప్రజలు మంచి పారిశ్రామికవేత్తను కోల్పోయారని, రీజెన్సీ స్థాపనతో యువతకు ఉపాధి కల్పనలో జీఎన్ నాయుడు కృషి ఎనలేనిదని సీఎం అన్నారు. సమాజ సేవకు జీఎన్ నాయుడు తన వంతు కృషి చేశారని చెప్పారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించిన సీఎం... తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా జీఎన్ నాయుడుతో తనకు ఉన్న పరిచయాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు.



జీఎన్ నాయుడు పార్థివదేహానికి లోకేశ్ నివాళి

## లోకేశ్ పై వెంకయ్యనాయుడు ప్రశంసలు

- పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఘనతను ప్రశంసించిన వెంకయ్యనాయుడు
- లోకేశ్ తీసుకుంటున్న చర్యలు బాగున్నాయని ప్రశంస
- తల్లిదండ్రులు పిల్లలకు సమయం కేటాయించడం లేదని ఆవేదన



**నెల్లూరు, మే 2 (వార్తాప్రభ) :** ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పనితీరుపై భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రశంసల జల్లు కురిపించారు. నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం గొలగమూడిలో ఈరోజు పర్యటించిన ఆయన, శ్రీ భగవాన్ వెంకయ్యస్వామి జీవిత చరిత్ర 'విశ్వంభరుడు' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్య, కుటుంబం మరియు సామాజిక విలువలపై ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర విద్యాశాఖలో వస్తున్న మార్పులను వెంకయ్యనాయుడు ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సాధించిన ఘనతను ఆయన కొనియాడారు. విద్యాశాఖ మంత్రిగా లోకేశ్ తీసుకుంటున్న చర్యలు బాగున్నాయని, మంచి పనులు చేసే వారిని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని ఆయన సూచించారు. ఇక, "నా కుమారుడు హర్షవర్ధన్, కుమార్తె దీపా వెంకట్‌ల వ్యాపారాల్లో నేను జోక్యం చేసుకోను. నా రాజకీయాల్లోకి వారు రావొద్దు అని మా మధ్య ఒక గౌరవ ఒప్పందం ఉంది" అని ఆయన తెలిపారు. నేటి కాలంలో తల్లిదండ్రులు పిల్లలకు సమయాన్ని కేటాయించడం లేదని, టీవీలు, మొబైళ్లకే పరిమితం అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలతో గడపడం ద్వారానే మంచి విలువలను అందించగలమని పేర్కొన్నారు. ప్రస్తుత సమాజంలోని పరిస్థితులపై వెంకయ్యనాయుడు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రోజూ పత్రికల్లో వస్తున్న కొన్ని వార్తలను చూస్తుంటే సిగ్గేస్తోందని, పాశ్చాత్య వ్యామోహంలో పడి మన సంస్కృతిని విస్మరిస్తున్నామని మండిపడ్డారు. సమాజం గతితప్పినప్పుడే యోగి భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి వంటి మహానుభావులు జన్మిస్తారని, ఆధ్యాత్మికత వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని చెప్పారు.

## పాత కొత్త కలియక సమన్వయంతో పనిచేస్తే బలమైన శక్తిగా పనిచేస్తాం

- పంచాయతీ సెక్రటరీ పై మండిపడ్డ రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్థసారథి





**నూజివీడు,మే 2 (వార్తాప్రభ) :** నూజివీడు మండలం మీర్జాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కుటుంబ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించిన, మంత్రివర్యులు మాట్లాడుతూ గత ఎన్నికల ముందు జాయిన్ అయిన వై, సి, పి,పార్టీ కార్యకర్తలు తెలుగుదేశం సీనియర్ కార్యకర్తలు నాయకులు అందరూ కలిసి సమన్వయంతో పనిచేస్తే గ్రామ అభివృద్ధి మరియు నియోజకవర్గ అభివృద్ధి సాధిస్తామని మంత్రివర్యులు తెలిపారు. మంత్రి వర్యులతో కొంతమంది కార్యకర్తలు మాట్లాడుతూ గ్రామంలో రోడ్లు,శానిటేషన్,మరియు డ్రైనేజీ, వ్యవస్థ సక్రమంగా లేదని త్వరలో నిర్మించాలని కోరగా త్వరలో పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.ఉప్పర,బజార్, గౌడ బజార్, ఇందిరమ్మ కాలనీ, ఏరియాలో శానిటేషన్ పూర్తిగా అధ్వానంగా ఉందని శానిటేషన్ మెరుగుపరచాలని గ్రామ పార్టీ అధ్యక్షులు గాంధీ మంత్రివర్యులను కోరగా పంచాయతీ సెక్రటరీ పై మండిపడ్డ మంత్రివర్యులు. మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. ఖండ్రిక పెద్దలు మాట్లాడుతూ ఊరు చివారు గ్రామానికి రోడ్లు, డ్రైనేజి, త్రాగునీరు సమస్య తీవ్రంగా ఉందని త్వరలో పనులు చేపట్టాలని మంత్రిని కోరగా అధికారులకు ఆదేశించారు. మా గ్రామములో గత 40 సంవత్సరాల నుండి షడ్యూల్ కులం వారము సుమారు. 170 ఎకరాలు చెరువు లో పంట పండిస్తున్నామని, తక్షణమే కాలీ చేయమని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని,సాగుచేసే అవకాశం కల్పించాలని కోరగా అధికారులతో చర్చించి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన మంత్రివర్యులు. మరి కొంతమంది నాయకులు మాట్లాడుతూ గ్రామానికి ఇళ్ళు కట్టడాలకు మట్టి సమస్య తీవ్రంగా ఉందని కావాలని కోరగా మంత్రివర్యులు తక్షణమే అధికారులతో మాట్లాడి గ్రామ అవసరాలకు మట్టి సరఫరాలో ఇబ్బంది పెట్టకూడదని అధికారులకు ఆదేశి చారు. కొంతమంది నాయకులు మాట్లాడుతూ గ్రామంలో త్రాగునీరు,డ్రైనేజి,త్రాగునీటి వాటర్ ట్యాంకు వాచర్ మాన్ బాధ్యతా యుతంగా పని చేస్తున్నాడని, గ్రామంలో రోడ్లపై త్రాగునీరు వృధా అవుతుందని పిర్యాదు చేయగా అధికారులకు చరిచేయమని ఆదేశించారు. గత పార్టీలో నాయకులు కార్యకర్తలు కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తెలుగుదేశం పార్టీలో చేరి పెత్తనం చేలాఇస్తున్నారని సీనియర్ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అసంతృప్తిగా ఉన్నారని, త్వరలో సర్దుబాటు చేయాలని మంత్రివర్యులను కోరగా త్వరలో సమస్య పరిష్కరించి అందరూ ఒక కుటుంబముగా అభివృద్ధి కోసం పని చేయాలని మంత్రివర్యులు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అంటే బడుగు బలహీన వర్గాల వారికి వెన్నుముక వంటిదని,ఒక కుటుంబ లాంటి పార్టీ అని కుటుంబంలో అన్నదమ్ములుగా అందరూ కలిసి పనిచేసి గ్రామాల అభివృద్ధికి పనిచేయాలని మంత్రి కోరారు. బి, సి,కాలనీకి చెందిన మహిళ మాట్లాడుతూ మా కాలనీలో విద్యుత్ స్తంభాలు సమస్య,రోడ్ల సమస్య ఉన్నాయని సరిదిద్దాలని కోరాగా మంత్రివర్యులు అధికారులతో మాట్లాడుతూ తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామంలో రెవెన్యూ సమస్యలు పరిష్కరించి త్వరలో రైతులకు మేలు చేయాలని అధికారులకు ఆదేశించిన మంత్రివర్యులు. పార్టీ ఆదేశాలు మేరకు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకే పార్టీ నామినేట్ పోస్టులు ఇచ్చామని ఇది నా సొంత అజెండా కాదని, అందరూ అర్థం చేసుకుని అభివృద్ధికి పనిచేయాలని కార్యకర్తలను కోరగా మీ ఆదేశాల మేరకు కలిసి పనిచేస్తామని హామీ ఇచ్చిన కూటమి నాయకులు కార్యకర్తలు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాలువల మరమ్మత్తు, పూడికతీతల కోసం 397 కోట్లు విడుదల

- 10లక్షల లోపు పనులకు నామినేషన్ పద్ధతిలో చేపట్టాలి.
- సీజన్ మొదలయ్యేలోగా పనులు పూర్తవ్వాలి
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు.

**అమరావతి,మే 2 (వార్తాప్రభ) :** నీటిపారుదల రంగంలో అత్యంత కీలకమైన కాలువల వ్యవస్థ నిర్వహణకు గాను రూ. 397 కోట్లు విడుదల చేస్తూ జీవో ఇచ్చినట్లు జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. ఈ పనులన్నీ వచ్చే ఖరీఫ్ కు ముందే పూర్తి చేసి తీరుతామన్నారు. ఐదేళ్ల జగన్ అరాచక పాలనలో కేవలం 200 కోట్లు మాత్రమే కాలువల నిర్వహణ, పూడికతీత వంటి పనులకు కేటాయించిన వైనాన్ని మంత్రి ఎండగట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 20 నెలల్లో ఓ అండ్ ఎం పనులకు రూ.1100 కోట్లు కేటాయించి అన్నదాతల పట్ల తమ బాధ్యత నెరవేర్చిందన్నారు. ఓ అండ్ ఎం నిధులతో తూడు, గుర్రపుడెక్క తొలగింపు, నీటి అడ్డంకులు తొలగింపు, పూడిక తీత పనుల కోసం ఖర్చు చేస్తారన్నారు. వెంటనే పనులు మొదలు పెట్టేలా సిఈ స్థాయి నుండి కింది స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని



మంత్రి నిమ్మల ఆదేశించారు. సీజన్ మొదలయ్యేలోగా కాలువల పూడికతీత, తవ్వకం, తూడు, గుర్రపుడెక్క తొలగింపు వంటి అత్యవసర పనులు పూర్తి చేయాలని మంత్రి సూచించారు. రూ.10లక్షల లోపు పనులను సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో నామినేషన్ పద్ధతిలో చేపట్టవచ్చు అని, రూ.10లక్షలు దాటిన పనులకు షార్ట్ టెండర్లు పిలిచి పనులు మొదలుపెట్టాలన్నారు. అలాగే గేట్లు, షట్టర్లు, వంటి మెకానికల్ పనులను తప్పనిసరిగా అసిస్టెంట్ ఇంజనీర్ పరిశీలించి, సక్రమంగా పనిచేసే స్థితిలో ఉన్నాయనే ధ్రువీకరణ పత్రాన్ని, చీఫ్ ఇంజనీర్ కు ఇవ్వాలన్నారు. సాగు నీటి సంఘాల ఆధ్వర్యంలో, వారి పరిధిలోని పనులను, మే నెలాఖరుకు పూర్తిచేయాలని చెప్పారు. పనులను సకాలంలో పూర్తిచేయడానికి చీఫ్ ఇంజనీర్లు, సూపరిండెంట్ ఇంజనీర్లు నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. గత 5ఏళ్ళ వైసిపి ప్రభుత్వం కాలువల నిర్వహణ, మరమ్మత్తులు, పూడికతీత పనులను గాలికి వదిలేయడం వల్ల ఇరిగేషన్ వ్యవస్థ నాశనమైందని, కూటమి ప్రభుత్వం, గాడిలోపెడుతుందని అన్నారు..

## రాతిక్వారీలలో రిగ్ బ్లాస్టింగ్....!

- భీకరమైన ధ్వనులకు కంపిస్తున్న ఇంటి భవనాలు
- రిగ్ బ్లాస్టింగ్ లకు అనుమతులు నిల్
- పట్టించుకోని రెవిన్యూ, మైనింగ్ శాఖ అధికారులు










**జి.కొండూరు,మే 2 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలంలోని గడ్డమణుగు గ్రామ శివారు రాతి క్వారీలలో అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా రిగ్ బ్లాస్టింగ్ లు చేస్తున్నా రెవిన్యూ, మైనింగ్ శాఖ అధికారులు పట్టించుకోవడంలే దు.రాతి క్వారీలలో 180 నుంచి 200 అడుగుల మేర రిగ్ బోర్లు వేసి జిలెటిన్ స్టిక్స్, ఎలక్ట్రికల్ డిటోనేటర్లతో పాటు ఇతర పేలుడు పదార్థాలను ఉపయోగించి రాతికొండలను పేల్చడం వల్ల ఆ భీకరమైన ధ్వనులకు భూమి కంపించి చుట్టుప్రక్కల సుమారు 10 కిలోమీటర్లు పరిధిలో ఉన్న పక్కాగృహాలు, భవనాలపై వత్తిడి పెరగటం తో గోడలు బీటలు వారుతున్నాయి.కిటికీల తలుపులు శబ్దం చేస్తూ అటూ ఇటూ కొట్టుకుంటున్నాయి.ఒక్కోసారి ఇంటిలో ఉన్నవారు భూ ప్రకంపనాలకు ఉలిక్కి పడుతున్నారు.ముఖ్యంగా రిగ్ బ్లాస్టింగ్ వల్ల సంభవించే భూ ప్రకంపనలకు చిన్నపిల్లలు సైతం హడలిపోతున్నారు.ఇంతజరుగుతున్నా సంబంధిత శాఖ అధికారులకు కనీసం చీమ కుట్టినట్లైనా లేదని స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సాయంత్రం 6 గంటలు అవుతుందంటేనే ప్రజలు భయపడుతున్నారు. రాతిక్వారీలలో క్వారీల నిర్వాహకులు ట్రాక్టర్లకు అమర్చిన కంపర్సర్ల తో రిగ్ బోర్లు వేస్తున్నారు. తరవాత అతి శక్తి వంతమైన జిలెటిన్ స్టిక్స్ మందును వాడి బ్లాస్టింగ్ లకు పాల్పడుతున్నా రు.ఈ రిగ్ బోర్లు వేయడం నిబంధనలకు విరుద్ధమని తెలిసినా క్వారీల యజమానులు అవేమి పట్టించుకోకుండా ప్రతిరోజు సాయంత్రం రిగ్ బ్లాస్టింగ్ లు చేస్తున్నారు.దీనివల్ల లక్షలాది రూపాయలతో నిర్మించుకున్న భవనాలు దెబ్బతిని శిథిలావస్థకు చేరుతున్నాయి.

**పట్టించుకోని జిల్లా రెవిన్యూ, మైనింగ్ అధికారులు :** ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలంలోని గడ్డమణుగు గ్రామ శివారు లోయ లో ఉన్న రాతి క్వారీలలో అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా రాతి క్వారీ యజమానులు రిగ్ బ్లాస్టింగ్ లు చేస్తున్నా జిల్లా రెవిన్యూ, మైనింగ్ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని లోయ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. పైగా చేతిలో అధికారం ఉందికదా అని రాతి క్వారీ లకు, గ్రావెల్ క్వారీ లకు విచ్చల విడిగా అనుమతులు మంజూరు చేస్తున్నారని ప్రజలు గగ్గోలు పెడుతు న్నారు.

**అనుమతులు మూరేడు....కొండల్ని కొల్లగొడుతున్నది బారెడు:** రాతి , గ్రావెల్ క్వారీల యజమానులు వారి పరిధిని దాటి కొండలు కొల్లగొడుతున్నారని లోయ గ్రామాల ప్రజలు వాపోతున్నారు. కొండలను విచక్షణ రహితంగా తోడేస్తున్నారని అంటున్నారు.ఇంతజరుగుతున్నా కనీసం రెవిన్యూ, మైనింగ్అధికారులకు ఏమాత్రం చలనం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ వత్తిళ్లకు భయపడో లేక మామూళ్ళ మత్తుకు బానిసలుగా మారి పట్టించుకోవడం లేదా? ఏమీ లేకపోతే ఎందుకు పట్టించుకోవడం లేదని లోయ గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. క్వారీ సమీపంలో ఉన్న వ్యవసాయ భూములలో బోర్లు పూడిపోయి, నీరు తగ్గి పంటలు పండించుకునే పరిస్థితి లేకుండా పోతుందని అంటున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రాతి క్వారీలలో అనుమతులు లేకుండా రిగ్ బ్లాస్టింగ్ లకు పాల్పడుతున్న క్వారీ యాజమాన్యాలపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## విశ్రాంత ఆర్ఐ కృష్ణ మోహన్ ను సత్కరించిన ఎంఎల్ఏ బుద్ధప్రసాద్.



**ఘంటసాల/అవనిగడ్డ,మే 2 (వార్తాప్రభ) :** చల్లపల్లి ఆర్ఐగా పదవీ విరమణ చేసిన ఘంటసాల కృష్ణమోహన్ ను అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఘంటసాలలో ఘనంగా సత్కరించారు. రెవెన్యూ డిపార్ట్మెంట్లో ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, టిడిపి మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదవీ విరమణ చేసిన కృష్ణ మోహన్ ను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ దుస్సాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

## పేదల సొంత ఇంటి కలల సహకారానికి చేయూతనివ్వండి




**విస్సన్నపేట,మే 2 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో ప్రభుత్వ పరంగా మంజూరైన కాలనీ ఇంటి నిర్మాణానికి మేరువా మట్టి అవసరం ఎంతో ఉన్నది. ప్రజా ప్రతినిధులు అధికారులు ఇతర శాఖల వారు ఇంటి నిర్మాణాలకు మట్టి మంజూరుకు సహకరించాలని సర్వత్ర విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వ పరంగా ఉచిత ఇసుక అందించేందుకు ముందుకు వస్తున్న రీతిలోనే మేరువ మట్టికి కూడా అనుమతిలవ్వాలని పలువురు కోరుతున్నారు.

## నాటి నాడు నేడు పనులకు నేడు మనబడి మన భవిష్యత్ పథకం ద్వారా మోక్షం



**విస్సన్నపేట,మే 2 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో నాటి ప్రభుత్వ హయాంలో నాడు నేడు పథకం ద్వారా నిర్మాణాలు సంపూర్ణం కాని 41 పాఠశాలలకు సంబంధించి తిరిగి పూర్తి చేసేందుకు ఏపీ ప్రభుత్వం మనబడి మన భవిష్యత్తు కార్యక్రమం ద్వారా 50 లక్షల నిధులు మంజూరు చేసేందుకు శ్రీకారం చుట్టడం జరిగిందని ఎంపీడీవో చిన్న రాట్నాలు మండల విద్యాశాఖ అధికారి ఈలప్రోలు సుధాకర్ ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. సచివాలయల పరిధిలో నిర్మాణాలు పూర్తి చేయవలసిన పాఠశాలలకు సంబంధించి ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో వారు సమావేశం నిర్వహించారు.

## పెదకళ్లేపల్లిలో అగ్ని ప్రమాదం - పూరిల్లు దగ్ధం



**మోపిదేవి/అవనిగడ్డ,మే 2 (వార్తాప్రభ) :** మోపిదేవి మండలం పెదకళ్లేపల్లిలో శనివారం అగ్ని ప్రమాదం జరిగింది. నర్రా వీర వెంకట శ్రీనివాసరావుకు చెందిన తాటాకు పైకప్పు కలిగిన పూరిల్లు మధ్యాహ్న సమయంలో అగ్ని ప్రమాదానికి గురైంది. స్థానికులు వెంటనే స్పందించి మంటలు అదుపు చేశారు. ఈ ప్రమాదంలో ఇంట్లో వస్తువులు, దుస్తులు అన్నీ పూర్తిగా కాలిపోయి బాధితులు కట్టుబట్టలతో నిలిచారు. అగ్ని ప్రమాదంలో పూర్తిగా నష్టపోయి కట్టుబట్టలతో నిలిచిన శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను పలువురు ఓదార్చారు. నష్ట వివరాలు, ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## హనుమాన్ జంక్షన్ లో ఘనంగా యనమదల రమేష్ జన్మదిన వేడుకలు






**హనుమాన్ జంక్షన్,మే 2 (వార్తాప్రభ) :** ప్రముఖ సామాజిక వేత్త నూజివీడు నియోజకవర్గ ఐటీడీపీ ఉపాధ్యక్షులు డాక్టర్ యనమదల రమేష్ పుట్టిన రోజు సందర్భంగా వారి మిత్ర బృందం ఆధ్వర్యంలో స్థానిక ఆశా జ్యోతి హ్యాండీ క్యాపిడ్ వెల్ఫేర్ సొసైటీ నందు మరియు వివిధ ఆశ్రమాలలో అన్నదాన సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు హనుమాన్ జంక్షన్ బస్ స్టాండ్ ఎదుట చలివేంద్రం ఏర్పాటు చేశారు.

# పదిలమైన ప్రతిభకు కీర్తి కిరీటం!

● అధిక మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరించిన కలెక్టర్ లక్ష్మీశ ● భవిష్యత్తులో మరిన్ని ఉన్నత లక్ష్యాలు సాధించాలని సూచన ● విజయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్రను ప్రశంసించిన కలెక్టర్





**విజయవాడ,మే 2 (వార్తాప్రభ) :** విద్యార్థి దశలో కీలకమైన పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుభాభినందనలు తెలియజేస్తున్నానని, ఈ విజయం స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని ఉన్నత లక్ష్యాలు సాధించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని అత్యుత్తమ మార్కులు సాధించిన 10 మంది విద్యార్థులను, వారి తల్లిదండ్రులను కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి సత్కరించారు. అధికారులు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను పటిష్టంగా అమలుచేయడంతో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. గరిష్ఠంగా 595 మార్కులు రాగా.. 31 మంది విద్యార్థులు 580, అంతకంటే ఎక్కువ మార్కులు సాధించారన్నారు. 376 మంది విద్యార్థులకు 550కు పైగా మార్కులు వచ్చాయని అదేవిధంగా 1,557 మంది విద్యార్థులు 500కు పైబడి మార్కులు సాధించారన్నారు. విద్యార్థులు కష్టపడి చదివితే ఎలాంటి లక్ష్యమైనా సాధించగలరని పేర్కొన్నారు. పదో తరగతి విజయాన్ని ఒక మొదటి మెట్టుగా భావించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని సాధించేందుకు కృషిచేయాలని సూచించారు. విద్యార్థుల విజయాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని.. వారి ప్రోత్సాహం, మార్గదర్శకత్వం వల్లే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించగలిగారని అభినందించారు. జిల్లా అభివృద్ధికి విద్యార్థులే చోదకశక్తులని పేర్కొంటూ, పోటీ ప్రపంచంలో ముందుండేందుకు లక్ష్యాలను చేరుకునే వరకు విశ్రమించకుండా పట్టుదలతో చదువుకోవాలని సూచించారు. ప్రభుత్వం విద్యా రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో డీఈవో ఎల్.చంద్రకళ, డిప్యూటీ డీఈవో సాంబశివరావు, సమగ్రశిక్ష ఏపీసీ రమేష్, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ రాంబాబు, జిల్లా కామన్ ఎగ్జామినేషన్స్ బోర్డ్ సెక్రటరీ ఉమర్ అలీ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చట్టసభ లలో బి.సి. లకు 44%రిజర్వేషన్ల కోసం జరిగే ప్రజా బాట పోస్టర్ విడుదల

● టి.డి.పి., వైస్సార్సీపీ ,బీజేపీ, జనసేన పార్టీలు మద్దతు ఇస్తారా లేదా?

● అధికారం కోసం బి.సి. జపమా? అధికారం లో ఉంటే సొంత సామజిక అభివృద్దే ఈ రెండు పార్టీ ల నైజం!

● మాకు మీ రాయితీలు వద్దు చట్టసభ లలో రిజర్వేషన్ కోసం పార్లమెంట్ లో బి.సి. బిల్ పెట్టాలి,

● టీడీపీ, వైస్సార్సీపీ, బీజేపీ, జనసేన పార్టీ లకు, డా. పోతుల నాగరాజు డిమాండ్.



**అనంతపురం,మే 2 (వార్తాప్రభ) :** దేశంలో 56% జనాభా ఉన్న బీసీ లకు చట్టసభ లలో 44% రిజర్వేషన్ అమలుకు పార్లమెంట్ లో బిల్ కోసం, రాజ్యాంగ సవరణ ద్వారా 9 వ షెడ్యూల్ లో ఈ బీసీ రిజర్వేషన్ కోసం ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేయాలని, ఈదేశములో మెజారిటీ ప్రజలకు అన్నిరంగాలలో వారికి దక్కే విదంగా ప్రస్తుతం పార్లమెంట్ లో ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీలు ఈ డిమాండ్ కు మద్దతూ ఇవ్వాలని అన్ని రాజకీయ పార్టీ లకు లేఖలు రాయడం జరిగిందనీ రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు డా.పోతుల నాగరాజు యాదవ్ తెలిపారు. ఇప్పుడు జిల్లాల వారీగా ప్రజలకు తెలియచేయడానికి రాజకీయపార్టీలు బిసి లను ఏ విధంగా స్వాతంత్రము వచ్చి 79 సంవత్సరాలు దాటిందన్నారు. రాజ్యాంగం అమలు లోకి వచ్చి 76 సంవత్సరాలు దాటింది. దేశంలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అయ్యి 74 సంవత్సరాలు దాటుతోంది మరి 56% జనాభా కు రాజ్యాంగ బద్దంగా ,చట్ట బద్దంగా అసెంబ్లీ,పార్లమెంట్లో ప్రాతినిధ్యం లేకపోతే ఈ దేశంలో సామాజిక న్యాయం ఎక్కడ అమలు అవుతుంది?అన్నారు. పాలకులు,రాజకీయ పార్టీల అధినేతలు బి.సి. ప్రజలకు సమాధానం చెప్పాలి అని డా. పోతుల నాగరాజు అన్ని పార్టీ ల నేతలను డా.నాగరాజు డిమాండ్ చేస్తున్నారు. పార్టీ ల మోసాలను గమనించాలని బహుజన ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, బి. సి.లకు చట్ట సభ లలో రిజర్వేషన్ కోసం దళిత, గిరిజన ఉద్యమ నేతలను, మీడియా మిత్రులకు, సోషల్ మీడియా ప్రతినిధులకు విన్నపం చేస్తూ మాకు మీరు అన్ని విధాలుగా సహకరించగలరని కోరారు. విన్నవిస్తూ, రాజకీయ పార్టీ లు నిజాయితీ గా బి.సి.లకు చట్టసభ లలో 44% రిజర్వేషన్ల కోసం ముందుకు రావాలని పిలుపు నిస్తూ, ముందు గా మీ పార్టీ ల నుంచి 44% టికెట్ లు బి. సి.లకు కేటాయించి, పార్లమెంట్ లో బి. సి.బిల్ కోసం కృషి చేయాలనీ విజ్ఞప్తి చేశారు.

# పుస్తకాలు చదవండి సెల్ఫోన్ మానండి



**తిరువూరు,మే 2 (వార్తాప్రభ) :** తిరువూరు ప్రవేట్ ఇన్స్టిట్యూట్లో డబ్బులు చెల్లించి కోచింగ్ తీసుకోలేని పేద విద్యార్థులు గ్రంథాలయంలో చదువుకొని ఉద్యోగాలు సంపాదించిన పేద విద్యార్థులను గ్రంథాలయం చైర్మన్ ఎం. ఎస్ బేగ్ తో కలిసిసన్మానించి అభినందించిన స్థానిక ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు చైర్మన్ ఎం. ఎస్.బేగ్ ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులందరూ గుర్తుపెట్టుకోండి కథలు పుస్తకాలు చదవండి ఎవరైతే ఎక్కువ కథలు పుస్తకాలు చదువుతారు ఎవరైతే ఎక్కువ కథలు వింటారు వారి జీవితంలో సక్సెస్ అవుతారు ఫోను చూడొద్దు పుస్తకాలు చదవండి పిల్లలు ఎక్కడైతే కథలు వింటారో వారుక్రియేటివ్ గా ఆలోచిస్తారు నేను చదువుకునే పిల్లలకు అవసరమైన సహాయం చేస్తాను లాస్ట్ ఇయర్ గర్ల్స్ హై స్కూల్ చదువుకునే పిల్లలకు 600 మందికి విద్యార్థులకుయూనిఫాం అందించా పోలిశెట్టిపాడులో స్కూల్ విద్యార్థులకు సైకిల్స్ ఇచ్చా అలా ఎందుకు చేస్తాను అంటే నా కూతురు చదువు కోసం ఎంత అయితే ఖర్చు పెడతాను చదువుకునే పిల్లల కొరకు కొంతైనా ఖర్చు చేస్తాను సమాజంలో ఆర్థికంగా బలపడాలి అంటే చదువుకోవాలి ఉద్యోగం చేయాలి వీలుంటే వ్యాపారం చేయాలి అభివృద్ధి చెందాలి ఒక పుస్తకం మనిషి జీవితాన్ని మార్చింది ఒక పుస్తకం మనిషి జీవితాన్ని నిలబెడుతుంది కనుక గ్రంథాలయానికి మీరు అడిగిన పుస్తకాలు ఏసీలకు లక్ష రూపాయలు ఇస్తానని ఎమ్మెల్యే ప్రకటించారు విద్యార్థులు చదువుకొని ఉన్నత ఉద్యోగాలు చేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు గ్రంథాలయ చైర్మన్ ఎం.ఎస్ బేగ్ మాట్లాడుతూ త్వరలోనే గ్రంథాలయంలో అన్ని వసతులు ఎమ్మెల్యే సహకారంతో అన్ని వసతులు ఏర్పాటు చేస్తామని చైర్మన్ ఎం కె బేగ్ తెలిపారు

## ఉద్యోగులలో మానసికస్థైర్యాన్ని పెంచిన చీఫ్ కమిషనర్ అహ్మద్ బాషా

● ది కమర్షియల్ టాక్సెస్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు



రాష్ట్ర అధ్యక్షులు
భవనారి వెంకటేష్ బాబు



రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
కొప్పోలు సుధాకరరావు

**విజయవాడ,మే 2 (వార్తాప్రభ) :** కమర్షియల్ టాక్సెస్ శాఖలో గతంలో నిర్వహించిన బదిలీలు అత్యంత పారదర్శకంగా, పనితీరు ఆధారంగా చేపట్టడం జరిగింది. డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ నుండి జాయింట్ కమిషనర్ వరకు ఎటువంటి సిఫార్సులు, పైరవీలు లేకుండా పోస్టింగ్లు ఇవ్వడం ద్వారా కమర్షియల్ టాక్స్ చీఫ్ కమిషనర్ అహ్మద్ బాబు అందించిన సహకారం ఉద్యోగులలో మనోధర్యం నింపారని కమర్షియల్ టాక్సెస్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బి.వెంకటేష్ బాబు ప్రధాన కార్యదర్శి కె.సుధాకర్ రావు లు ప్రకటన లో తెలిపారు. యిటువంటి పారదర్శక విధానం వల్ల కొందరి వ్యక్తిగత ప్రయోజనాలకు అడ్డుకట్ట పడటంతో కొన్ని వర్గాలు అసంతృప్తి వ్యక్తం చేస్తూ గౌరవ చీఫ్ కమిషనర్ పై అనవసర విమర్శలు చేయడం విచారకరం. ఇటువంటి విమర్శలను మా సంఘం తీవ్రంగా ఖండిస్తుంది అని తెలిపారు. చీఫ్ కమిషనర్ అహ్మద్ బాబు సమర్థవంతమైన మార్గదర్శకత్వంలో ఉద్యోగులు కృషి చేయడం వలన ఏప్రిల్ నెలలో ప్రభుత్వ ఆదాయం గణనీయంగా పెరిగిందని తెలిపారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఆయన నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. 2025 సంవత్సరంలో ఏ ఐ ఆధారిత గ్రేడింగ్ సిస్టమ్ ద్వారా బదిలీలు పారదర్శకంగా నిర్వహించారని ఎటువంటి ఆర్థిక లావాదేవీలు లేకుండా ఉత్తర్వులు జారీ చేయబడటం శాఖ చరిత్రలో ఒక మైలురాయి గా నిలిచిందని తెలిపారు. తమ అభ్యర్థనను పనితీరు ఆధారిత బదిలీలు మరియు పదోన్నతులను అన్ని క్యాడర్లకు విస్తరించాలి అని కోరుతున్నామని పేర్కున్నారు. జి ఎస్ టి ఓ మరియు కింది స్థాయి ఉద్యోగులకు కూడా ఇదే విధానం అమలు చేయాలని సాంకేతిక ఆధారిత లాగిన్ వ్యవస్థను అభివృద్ధి చేయాలని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ప్రభుత్వం బదిలీలపై నిషేధం ఎత్తివేస్తే, ఈ సంవత్సరం కూడా జూనియర్ అసిస్టెంట్ నుండి జాయింట్ కమిషనర్ వరకు పనితీరు ఆధారిత బదిలీలు నిర్వహించేందుకు మా సంఘం పూర్తి సహకారం అందిస్తుంది. కమర్షియల్ టాక్సెస్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బి.వెంకటేష్ బాబు ప్రధాన కార్యదర్శి కె.సుధాకరావు లు ప్రకటనలో తెలిపారు.

## స్టేట్ ర్యాంకర్లను అభినందించిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్..



**కృత్తివెన్ను,మే 2 (వార్తాప్రభ) :** ఎస్. ఎస్.సి 2026 ఫలితాలలో 600 మార్కులు గాను 596 నుండి 590 మధ్య అత్యధిక మార్కులతో కొమ్మారెడ్డి విద్యార్థులు మాటూరి లలిత శ్రీ నాగ స్వప్నిక 596 మార్కులతో స్టేట్ 4 వ ర్యాంక్ ఈదా దివిజ 594 మార్కులతో స్టేట్ 6 వ ర్యాంక్ జల్లెడ నాగ కోమలి 594 మార్కులతో స్టేట్ 6 వ ర్యాంక్ పుప్పాల నాగ కార్తీక్ 593 మార్కులతో స్టేట్ 7 వ ర్యాంక్ పొన్నాల పూర్ణ చంద్రిక 592 మార్కులతో స్టేట్ 8 వ ర్యాంక్ కందుల వెంకట పావని 591 మార్కులతో స్టేట్ 9 వ ర్యాంక్ కొల్లాటి లక్ష్మికీర్తి 590 మార్కులతో స్టేట్ 10 వ ర్యాంక్ అర్జా ప్రావిణ్య 590 మార్కులతో స్టేట్ 10 వ ర్యాంక్ లను సాధించారు. ఇంతటి అత్యద్భుత ప్రతిభ కనబరచిన ఈ విద్యార్థులను శనివారం పెడన నియోజవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ శాలువా మరియు పుష్పగుచ్ఛంతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెడన నియోజకవర్గ చరిత్రలో ఇన్ని స్టేట్ ర్యాంకులు సాధించడం ఇదే ప్రథమమని మీకు మీ తల్లిదండ్రులకు మీ ఊరికి మీ పాఠశాలకు మాత్రమే కాకుండా నియోజకవర్గానికే మంచి పేరు తీసుకొచ్చారని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఇంతేకాకుండా 41 మంది విద్యార్థులు 575 పైగా 79 మంది విద్యార్థులు 550 పైగా, 129 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించడం అపూర్వ విజయమని ప్రశంసించారు. ఇంతటి ఘన విజయాలకు కృషి చేసిన తల్లిదండ్రులను, కొమ్మారెడ్డి యాజమాన్యాన్ని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను అధ్యపకేతర సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కొమ్మారెడ్డి స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ ప్రధానోపాధ్యాయులు ఎన్. శ్రీనివాసరావు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## హనుమాన్ జంక్షన్ లో ఘనంగా ముగిసిన 3 వ విరామ బైబిల్ పాఠశాల తరగతులు



**హనుమాన్ జంక్షన్,మే 2 (వార్తాప్రభ) :** స్థానిక గుడివాడ రోడ్ లో రంగాబొమ్మ రోడ్ చివర ఇందిరానగర్ లో ఉన్న బేతేలు ప్రార్థనా మందిరంలో (హెబ్రోన్ ఫెలోషిప్ భక్తసింగ్ సహవాసం) నందు బైబిల్ తరగతులు ఏప్రిల్ 27 నుండి మే 2 వ తేదీ వరకు నిర్వహించారు. బైబిల్ లోనీ వాక్యాలు,పాటలు ద్వారా చిన్ననాటినుండి దైవ భక్తి,, తల్లిదండ్రుల యందు విధేయత,పెద్దలయందు గౌరవం,కలిగి సత్ప్రవర్తన తో బ్రతకాలని ఈ విరామ బైబిల్ పాఠశాల తరగతులు ద్వారా పిల్లలకు నేర్పించారు.సంఘ సేవకుడు ప్రసన్న కుమార్ ,మరియు సంఘ పెద్దలు,ప్రకాష్,, సత్యనారాణ,జోసెఫ్,, సాంబయ్య, నతానియల్,, కరుణాకర్ మరియు సంఘ విశ్వాసుల ఆధ్వర్యంలో ఈ విరామ బైబిల్ పాఠశాల తరగతులు నిర్వహించారు.శనివారం చివరి రోజు సుమారు 500 మంది చిన్నారులతో నాలుగు రోడ్ల లో భారీ ఎత్తున శాంతి ర్యాలీ నిర్వహించారు.

## చేపల లీజుదారులు నిబంధనలు అతిక్రమించవద్దు

– ఈవో హరికృష్ణ కుమార్



**విస్సన్నపేట,మే 2 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో చెరువు చేపల సంపద పట్టుకొ నుటకు లీజుకు పాడుకున్నవారు నిబంధనల ప్రకారం నడుచుకోవాలని ఈవో హరికృష్ణ కుమార్ తెలియజేశారు. చేపల చెరువు లీజుదారులు అందరూ ముందుగా గ్రామపంచాయతీకి చెల్లించవలసిన బకాయిలను చెల్లించి రసీదు పొంది చేపలు పట్టుకోవాలని ఆయన అన్నారు.

## శ్రామిక మిత్ర సత్యం మాస్టారు కీ మరో పురస్కారం..



**పెనుగంచిప్రోలు,మే 2 (వార్తాప్రభ) :** "శ్రామిక మిత్ర" సత్యం మాస్టారు ముక్కా సత్యనారాయణకు మరో పురస్కారం. పెనుగంచిప్రోలు కు చెందిన ఉపాధ్యాయ రచయిత ముక్కా సత్యనారాయణకు మరో బిరుదు పురస్కారం లభించింది. ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే రోజున కార్మికుల సంక్షేమం కోసం చక్కని కవితలు రచించినందుకు తెలుగు కళా రత్నాలు సాహిత్య సామాజిక సేవా సంస్థ శ్రామిక మిత్ర బిరుదు పురస్కారాన్ని ఆన్లైన్ ద్వారా పంపడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు యు వి రత్నం, జాతీయ కన్వీనర్ ధనాసి ఉషారాణి, సత్యనారాయణ సాహిత్యసేవలను అభినందించారు.

## బాబూరావు నేత్ర దానం...



**గుడ్లవల్లేరు,మే 2 (వార్తాప్రభ) :** మండల కేంద్రంలోని వల్లభనేని బాబూరావు శనివారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు. ఆయన నేత్రాలను గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ ద్వారా తాడిగడప ఎల్వీ ప్రసాద్ కంటి హాస్పిటల్ వారు సేకరించి మరో ఇద్దరికి ఈ ప్రపంచాన్ని చూసే అవకాశాన్ని కల్పించారు. నేత్ర దానానికి అంగీకరించిన బాబూరావు కుమారుడు వల్లభనేని కుమార్, వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వైపీసీ ప్రసాద్ ప్రార్థించారు. ఏఎంసీ చైర్మన్ పొట్లూరి రవికుమార్, తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షులు పోలవరపు వెంకట్రావు తదితరులు ఉన్నారు.

# సింగరేణిలో ఛార్జ్‌హ్యాండ్ ఎలక్ట్రికల్ పోస్టుల భర్తీ ఏది?

## నెలలు గడుస్తున్నా వెలువడని ఫలితాలు అభ్యర్థుల ఆవేదన




**భద్రాద్రి కొత్తగూడెం మే 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం సింగరేణి,సింగరేణి సంస్థలో ఖాళీగా ఉన్న అంతర్గత ఛార్జ్‌హ్యాండ్ ఎలక్ట్రికల్ పోస్టుల భర్తీ ప్రక్రియ నత్తనడకన సాగుతుండటంపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణిలో అభ్యర్థులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం నవంబర్ నెలలో నోటిఫికేషన్ విడుదల చేసి, ఈ సంవత్సరం జనవరిలో ఇంటర్వ్యూలు మరియు సర్టిఫికేట్ వెరిఫికేషన్ పూర్తి చేసినప్పటికీ, నేటికీ నియామక ఉత్తర్వులు జారీ చేయకపోవడంపై ఎలక్ట్రీషియన్లు ఆందోళన చెందుతున్నారు.ఈ ప్రక్రియ ముగిసి నెలలు గడుస్తున్నా ఫలితాల ప్రకటనలో యాజమాన్యం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తోందని అభ్యర్థులు అయోమాయం లో వున్నారు. ముఖ్యంగా సీనియర్ల నుంచి దరఖాస్తులు స్వీకరించి ఒక నెల పూర్తయిన ఇంత జాప్యం జరగడం వల్ల అసలు ఏం జరుగుతుందో తెలియక అయోమయంలో ఉన్నామని వారు వాపోతున్నారు. జూన్ నెలలో పాఠశాలలు ప్రారంభం కానున్న దృష్ట్యా, పిల్లల చదువులు మరియు ఇతర కుటుంబ అవసరాల దృష్ట్యా త్వరితగతిన పోస్టింగ్ ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతున్నారు.గతంలో అనుసరించిన విధానం ప్రకారమే, ఎక్కడైతే ప్రస్తుత విధులు చెస్తున్నారో అదే ఏరియాలో అభ్యర్థులకు పోస్టింగ్ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.గత 10 ఏళ్లకు పైగా భూగర్భ గనుల్లో ఎలక్ట్రీషియన్లుగా విధులు నిర్వహిస్తున్న తమకు, డిప్లొమా హోల్డర్లతో సంబంధం లేకుండా సీనియారిటీ ఆధారంగా తగిన గుర్తింపు ఇవ్వాలని అంటున్నారు. ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ నిబంధనల ప్రకారం సూపర్‌వైజర్ల కొరత ఉన్నప్పటికీ, యాజమాన్యం యాక్టింగ్ సూపర్‌వైజర్లతో పనులు చేయించుకుంటూ కాలయాపన చేస్తోందని, ఇది నిబంధనల ఉల్లంఘన కిందకే వస్తుందని వారు ఆరోపిస్తున్నారు.తక్షణం స్పందించి ఫలితాలను విడుదల చేసి, అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని సింగరేణి యాజమాన్యాన్ని అభ్యర్థులు కోరతున్నారు .

# ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి రెండిటిని సమతుల్యంగా అమలు చేస్తుంది.

● సంక్షేమ పథకాలు అర్హులు అందే విధంగా అధికారులు కృషి చేయాలి ● ఎమ్మెల్యే అరికపూడి గాంధీ





**శేరిలింగంపల్లి,మే 2 (వార్తాప్రభ):**ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గచ్చిబౌలి ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో నిర్వహించిన సమావేశంలో పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.తహసీల్దార్ మహిపాల్ రెడ్డి,డీసీలు సేవా ఇస్లావత్,శశిరేఖ,చాముండేశ్వరి పాల్గొన్నారు.ఈ సందర్బంగాగాంధీ మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమం,అభివృద్ధి రెండింటినీ సమతుల్యంగా అమలు చేస్తోందని, పథకాలు అర్హులకు చేరేలా అధికారులు క్షేత్రస్థాయిలో పని చేయాలని సూచించారు.మహాలక్ష్మి, ఉచిత బస్సు, 200 యూనిట్ల విద్యుత్, గ్యాస్ సబ్సిడీ, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలను ప్రస్తావించారు.శేరిలింగంపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలిపే లక్ష్యంతో ఫ్లైఓవర్లు,రోడ్ల విస్తరణ పనులు కొనసాగుతున్నాయని,మహిళల కోసం పెట్రోల్ బంక్, మహిళ భవనం ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

# కూచిపూడి నృత్యా ప్రదర్శనతో అలరించిన విద్యార్థులు



**శేరిలింగంపల్లి,మే 2 (వార్తాప్రభ)** :మాదాపూర్ లోని శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల సందర్భంగా పద్మావతి ఆర్ట్ అకాడమీ,సూత్ర ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ విద్యార్థులు కూచిపూడి నృత్య ప్రదర్శనతో ప్రేక్షకులను అలరించారు.గురువు క్రాంతి కిరణ్ శిష్య బృందం వినాయక కౌతం,నమశ్శివాయతే, బ్రహ్మాంజలి,యేహి శ్రీనివాస్, జతిస్వరం,హిమగిరి తనయే, దేవా దేవం, తిల్లాన తదితర అంశాలను ప్రదర్శించింది.మైరా, హరిణి, యశస్వినీ, శాన్విత, హ్రితిక, సాత్విక, తన్వి తదితరులు నృత్యంతో మెప్పించారు.ఈ కార్యక్రమానికి నాట్య గురువులు రోహిణి కందాల,వసంత సంధ్య, కీర్తన రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కళాకారులను అభినందించారు.

# సొంతింటి హామీలు హామీలుగానే...!!

● సింగరేణి కార్మికుల కలలు కలలుగానే ● ప్రభుత్వాల మాటలు అమలు ఎక్కడ? ● లాభాలు కంపెనీకి... నష్టాలు కార్మికులకే ● ఎన్నికల వాగ్దానాలు... ఆచరణలో శూన్యం ● సొంతింటి ఆశపై నిర్లక్ష్యపు నీడ ● ఏళ్ల తరబడి ఎదురుచూపులు... ఫలితం నిల్ ● చెమట చిందించినవారికి న్యాయం ఎప్పుడో?







**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 2 (వార్తాప్రభ ప్రతినిధి)** భూమి గర్భంలో చీకట్లతో పోరాడుతూ వెలుగును ప్రపంచానికి అందించే వారు సింగరేణి కార్మికులు. రోజూ ప్రాణాలను పణంగా పెట్టి బొగ్గును వెలికి తీస్తూ దేశ ఆర్థిక వ్యవస్థకు బలం చేకూర్చే ఈ మహానుభావులు... తమకోసం మాత్రం ఓ చిన్న సొంతింటి కోసం ఎదురు చూస్తుండటం బాధాకరం. రాత్రింబవళ్లు కష్టాన్ని సైతం ఇష్టంగా మలుచుకుని చెమటను చిందిస్తూ జీవితం సాగించే ఈ కార్మికుల ఆశలు ఎప్పుడో నెరవేరాలని అనుకున్నారు. “ఒక రోజు అయినా మన ఇంటి ముందు కూర్చుని పిల్లలతో నవ్వాలి” అనే చిన్న కల... ఏళ్ల తరబడి ఎదురు చూపుల్లోనే చిక్కుకుపోయింది. సింగరేణి కాలనీల్లో గడిచే వారి జీవితం కేవలం గడుపుదల మాత్రమే. తాత్కాలిక గుడిసెలు, పాతబడిన క్వార్టర్స్, వర్షం పడితే నీళ్లు జారే పైకప్పులు... ఇవే వారి వాస్తవాలు. కానీ వారి కష్టానికి లభించాల్సిన ఫలితం మాత్రం ఇంకా అందని ద్రాక్షగా మారింది. ప్రభుత్వాలు మారినా, మాటలు మారలేదు హామీలు మాత్రం గాల్లోనే తేలిపోతున్నాయి. ఎన్నికల సమయంలో కార్మికుల ముందుకు వచ్చి “ఇళ్లు ఇస్తాం, సంక్షేమం పెంచుతాం” అంటూ గొప్పగా చెప్పే నేతలు, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ వాగ్దానాలను మరచిపోతున్నారు. కంపెనీ యాజమాన్యం కూడా లాభాలపై మాత్రమే దృష్టి పెట్టి, ఆ లాభాలకు మూలమైన కార్మికుల ప్రాథమిక అవసరాలను నిర్లక్ష్యం చేస్తోంది. కష్టానికి తగిన గౌరవం ఇవ్వాల్సిన చోట, మాటలతో మాయ చేసి కాలయాపన చేయడం ఒక పద్ధతిగా మారింది. ఫలితంగా, సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సొంతింటి కల, హామీల కాగితాల్లోనే మిగిలిపోయి, కార్మికుల నమ్మకాన్ని రోజురోజుకీ దెబ్బతీస్తోంది.సొంతింటి కల నెరవేరేది ఎన్నడు?ఈ పరిస్థితుల్లో ఒక ప్రశ్న ప్రతి కార్మికుడి హృదయంలో మార్మోగుతోంది –“మన సొంతింటి కల నెరవేరేది ఎన్నడు?”కార్మికుల చెమటతో దేశం నడుస్తోంది...వారి శ్రమతో వెలుగులు వెలుగుతున్నాయి...అయితే ఆ వెలుగులో వారి జీవితం ఎందుకు చీకటిలోనే మిగిలిపోవాలి?ఇప్పటికైనా పాలకులు స్పందించి, సింగరేణి కార్మికుల సొంతింటి కలను నిజం చేయాలని కోరుతున్నారు. ఎందుకంటే ఇది కేవలం ఒక ఇల్లు కాదు...ఒక కార్మికుడి గౌరవం, అతని జీవితానికి నిలువెత్తు సాక్ష్యం.

# సింగరేణి హాస్పిటల్‌లో క్యాథ్‌లాబ్ ఏర్పాటు!!

● కార్మికులకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి గుండె వైద్యం ● డైరెక్టర్, జీఎం, సీఎంఓ క్యాథ్‌లాబ్ పనులు పరిశీలన ● వారంలో ప్రారంభం... సేవలు అందుబాటులోకి



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 2 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం సింగరేణి ఏరియా హాస్పిటల్‌లో ఏర్పాటవుతున్న క్యాథ్‌లాబ్ పనులను శనివారం జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, సీఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్, డైరెక్టర్ ఆపరేషన్ ఏఎల్‌వి సూర్యనారాయణ పరిశీలించారు. వారం-పది రోజుల్లో పనులు పూర్తిచేసి రామగుండం ప్రాంత కార్మికులకు, స్థానికులకు గుండె సంబంధిత కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని పూర్తిగా ఉచితంగా అందించాలని అధికారులు సూచించారు. ఇప్పటివరకు గుండెపోటు కేసులకు హైదరాబాద్ వెళ్లాల్సి వచ్చేదని, క్యాథ్‌లాబ్ రాకతో సమయం ఆదా అవుతుందని, ప్రాణాపాయం తగ్గుతుందని వివరించారు. రెనే హాస్పిటల్ సహకారంతో అత్యాధునిక ఇమేజింగ్ మిషన్లు ఏర్పాటవుతున్నాయని, సివిల్ పనులు, మెషినరీ ఇన్‌స్టాలేషన్ వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. నిపుణులైన కార్డియాలజిస్టుల సేవలతో ఈ హాస్పిటల్ సాధారణ వైద్యంతో పాటు సూపర్ స్పెషాలిటీ కేంద్రంగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంఓ డాక్టర్ బి. అంబికా, ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య, డివై సీఎంఓ ప్రసన్న కుమార్, డాక్టర్ మద్దిలేటి, వర్క్‌షాప్ ఇంజనీర్ నారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మే 10 న జనాగ్రహ సభను విజయవంతం చేద్దాం

## మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,మే 2 (వార్తాప్రభ):** మే 10న పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న జనాగ్రహ సభను విజయవంతం చేయాలని గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా రాయదుర్గం వార్డు కార్యాలయం, ఎన్టీఆర్ నగర్ కార్పొరేటర్ కార్యాలయంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ప్రొఫెషనల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ బల్దా అశోక్‌తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.సభలో మాట్లాడుతూ మే 10న జరిగే జనాగ్రహ సభ దేశభక్తి, అభివృద్ధి సంకల్పానికి ప్రతీకగా నిలవాలని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించి సభను విజయవంతం చేయాలని కోరారు. గచ్చిబౌలి డివిజన్ నుంచి భారీగా హాజరు కావాలని పిలుపునిచ్చారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో పురోగమిస్తోందని తెలిపారు.ప్రతి బూత్ స్థాయి కార్యకర్త ప్రజలతో మమేకమై ఇంటింటికీ ఆహ్వానం అందించాలని సూచించారు.పరేడ్ గ్రౌండ్స్ జనసంద్రంగా మారేలా కృషి చేయాలని అన్నారు.మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి రాష్ట్రానికి వస్తున్న మోదీ సభకు విశేష ప్రాధాన్యం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ మోర్చా నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించిన విజయా డైరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు





**హనుమాన్ జంక్షన్, మే 02(వార్తాప్రభ)**గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు పదో తరగతి ఫలితాలలో ముందంజలో నిలవడం ఆనందదాయకమని విజయా డైరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు.శనివారం సాయంత్రం చలసాని ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. సామాజిక సేవా మూర్తి యనమదల రమేష్, సీనియర్ జర్నలిస్టు రొంపల్లి అత్యుతరావు జన్మదినం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చలసాని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులు కూడా పట్టుదల, కృషి ఉంటే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు సాధించిన విజయాలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చాటిన హనుమాన్ జంక్షన్ శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థుల్లో పోట్ల రుషి సాయి జయభారత్ 595 మార్కులు సాధించగా, రాపర్ల హర్షిత 592 మార్కులతో మంచి ఫలితాలు సాధించారు అలాగే వీరవల్లి గీతాంజలి విద్యార్థి గుదే ఎలియేజర్ 571 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచాడు,వీరిని ప్రత్యేకంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఉత్తమ చేతివ్రాత పోటీలలో హనుమాన్ జంక్షన్‌కు చెందిన లంక నవదీప్ మూడో ర్యాంకు సాధించిన సందర్భంగా అతనిని కూడా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు చలసాని ఆంజనేయులు ఆశీస్సులు అందజేసి, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యలమంచలి రామచంద్రమూర్తి, సీనియర్ జర్నలిస్టు తాడి రంగారావు,త్రిపురనేని సత్యనారాయణ,చలసాని రాజా,గుమ్మడి శేషగిరి, మైనేని శోభన్ బాబు, హనుమంతు నాగేశ్వరరావు,కన్నిగంటి రంగారావు, పాలడుగు శ్రీధర్.కళ్ళేపల్లి నారాయణరావు, గోంది శరత్ బాబు.స్థానిక ప్రముఖులు, విజేతల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ

# హైదరాబాద్

## యైటింక్లైన్ కాలనీకి ఆదర్శ రూపం!!

### మేయర్ స్వామి పర్యటన- అభివృద్ధి హామీ 15వ డివిజన్ సమస్యలకు పరిష్కారం



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 2 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి శనివారం 15వ డివిజన్‌లో వార్డు సందర్శన చేపట్టి, స్థానిక కార్పొరేటర్ బుర్ర శశికళతో కలిసి కెకె నగర్ ప్రాంతాల్లో పర్యటించారు. మురుగునీటి కాలువలో పూడిక తొలగింపు, చెట్ల గుబుర్ల తొలగింపు, వీధుల పరిశుభ్రత పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎం ఎల్ ఏ సూచనల మేరకు యైటింక్లైన్ కాలనీ సహా అన్ని డివిజన్లను సమాన దృష్టితో అభివృద్ధి చేసి ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. చాలా కాలంగా పట్టించుకోకపోవడంతో వెనుకబడిన ఈ డివిజన్ సమస్యలను మునిసిపల్ అధికారులు నమోదు చేసుకున్నారని, వాటిని ఎం ఎల్ ఏ దృష్టికి తీసుకెళ్లి అవసరమైన నిధులు మంజూరు చేయించి రోడ్లు, కాలువలు, మంచినీరు, వీధి దీపాలు వంటి మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. పార్టీలకతీతంగా ప్రజలకు సేవ చేయడం తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, నాయకులు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రామగుండం నగరపాలక సంస్థ టాప్‌లో!!

### 5% రాయితీపై భారీ వసూళ్లు ఆస్తి పన్ను వసూళ్లలో రికార్డు




**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 2 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం నగరపాలక సంస్థ తెలంగాణలోని నగరపాలక సంస్థల్లో ఆస్తి పన్ను వసూళ్లలో అగ్రస్థానం సాధించింది. తెలంగాణ ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను చెల్లింపుదారులకు ఏప్రిల్ 30, 2026 వరకు 5 శాతం రాయితీ ప్రకటించగా, రామగుండం నగరపాలక సంస్థ ఈ అవకాశాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకుని 45.33 శాతం వసూళ్లతో రాష్ట్రంలో మొదటి స్థానం దక్కించుకోవడం విశేషం. పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల నుండి మొత్తం రూ.19.23 కోట్ల డిమాండ్‌ను ఈ రాయితీ సదుపాయంతో ఇప్పటికే రూ.8.72 కోట్లు వసూలు చేసినట్లు నగరపాలక సంస్థ కమీషనర్ జె. అరుణశ్రీ వెల్లడించారు. ఆస్తి పన్ను సకాలంలో చెల్లించిన ప్రజలు మరియు వసూళ్లలో కృషి చేసిన సిబ్బందిని మేయర్ మహంకాళి స్వామి, కమీషనర్ జె. అరుణశ్రీలు అభినందించారు. ఈ మంచి స్పందనతో రామగుండం నగరం ఆస్తి పన్ను వసూళ్లలో ఉత్తమ నమూనాగా నిలిచింది.

## సర్పంచుల మండల కమిటీని బహిష్కరించిన సిపిఐ పార్టీ సర్పంచులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్,మండలంలోని అధికారులకు ప్రజా ప్రతినిధులకు సర్పంచ్ల సంఘం ఎన్నికకు సుజాతనగర్ సిపిఐ పార్టీ సర్పంచ్ లకు ఎటువంటి సంబంధం లేదని ఆ సంఘం సర్పంచులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా సీతంపేట సిపిఐ సర్పంచ్ గరిక ఉపేందర్ మాట్లాడుతూ ఎన్నుకున్న కమిటీ ఏదైతే ఉందో ఆ కమిటీ కాంగ్రెస్ పార్టీ మండల సర్పంచ్ల కమిటీగా భావిస్తున్నాము అని అన్నారు సుజాతనగర్ మండల సర్పంచ్ కమిటీలో సిపిఐ పార్టీకి చెందిన సర్పంచులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన మండలం ముఖ్య నాయకుడు కను సైగల్లో పొంగిలేట్టి క్యాంపు కార్యాలయం కొత్తగూడెంలో సుజాతనగర్ సర్పంచుల మండల కమిటీని వేసుకొని సుజాతనగర్ మండలంలోని 13 మంది సర్పంచులు ఆమోదం తోటి ఏర్పడినట్టు సామాజక మద్యమాలో ప్రకటనలు విడుదల చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము అని అన్నారు ఇప్పటినుండి సుజాతనగర్ సర్పంచుల మండల కమిటీ పేరుతో ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించిన దానికి పూర్తి విరుద్ధంగా సిపిఐ పార్టీ సర్పంచుల మంత ముక్తకంఠంతో ఏకమవుతామని తెలిపారు

# అన్నదానం చేయడం మనసుకు అపూర్వమైన ప్రశాంతతను ఇస్తుంది

## జన చైతన్య సమితి కార్యదర్శి సాంబశివరావు

**పెద్దకూరపాడు, మే 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అన్నదానం చేయడం మనసుకు అపూర్వమైన ప్రశాంతతను ఇస్తుందని ఆహారం వృధా చేయకుండా అన్నార్తులను ఆదుకోవాలని జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి,కోలాటం మాస్టారు తుళ్లూరి సాంబశివరావు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడుకు చెందిన మండల పరిషత్ అధ్యక్షులు బెల్లంకొండ మీరయ్య మాతృమూర్తి సీతామహాలక్ష్మి పెద్దకర్మ శనివారం జరిగింది. ఈసందర్భంగా భోజనం మిగిలిన విషయాన్ని జన చైతన్య సమితి కార్యదర్శి తుల్లూరి సాంబశివరావుకు వారి బంధువు కర్ణం శ్రీను శబ్ద యంత్రం ద్వారా తెలపడంతో జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మిగిలిన భోజనాన్ని సేకరించి మండలంలోని 75 తాళ్లూరు శాంతి కాలనీలోని పేదలకు పంపిణీ చేశారు.ఈసందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ పేదవారి ఆకలి తీర్చడం గొప్ప పుణ్య కార్యమని,ఆహారం వృధా చేయకుండా పేదలకు పెట్టడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు

# ఎడిటోరియల్

## జగన్ స్టైల్ మార్చారా...వారితో కనెక్ట్ అయ్యేందుకేనా ?

వైసీపీ అధినేత వైఎస్ జగన్ స్టైల్ మార్చారా అన్నది చర్చ సాగుతోంది. అదే అంతటా హాట్ టాపిక్ గా ఉంది. జగన్ స్టైల్ మార్చడమేంటి అన్నది కూడా ఒక ప్రశ్న అయితే దాని వెనక దాని వెనక చాలా ఆసక్తికరమైన వ్యవహారాలే ఉన్నాయని అంటున్నారు. మామూలుగా జగన్ గురించి చూస్తే కనుక ఆయన 2011 నుంచి ప్రజా జీవితంలో ప్రజలకి బాగా పరిచయంగా ఉన్న నాయకుడు. వైసీపీ పేరుతో పార్టీ పెట్టి జనంలోకి వచ్చిన జగన్ కొత్తలలో రంగురంగుల బట్టలు వేసుకుని తిరిగేవారు. అదే విధంగా ఆయన డ్రెస్ కోడ్ అన్నది ఆ రోజుల్లో పెద్దగా పాటించలేదు. అయితే జగన్ 2017 లో పాదయాత్ర ప్రారంభించినప్పుడు ఒక స్పెషల్ డ్రెస్ కోడ్ ని అలవాటు చేసుకున్నారు. అదే ఖాకీ ప్యాంటు తెల్ల చొక్కా. ఇది గడచిన ఏడెనిమిది సంవత్సరాలుగా జగన్ డ్రెస్ కోడ్ గా అందరికీ తెలుసు. జగన్ ముఖ్యమంత్రిగా ఐదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పుడు కూడా ఇదే రకమైన డ్రెస్ కోడ్ తో జనంలో కనిపించేవారు. అయితే వైసీపీ 2024 ఎన్నికల్లో ఓటమి చెందిన తర్వాత జగన్ పెద్దగా జనాల్లోకి రావట్లేదు. అదే సమయంలో ఆయన వారంలో కొన్ని రోజులు తాడేపల్లికి వచ్చి పార్టీ కార్యక్రమాలు చూస్తూ వెళ్ళిపోతున్నారు. ఇదిలా ఉంటే జగన్ ఇటీవల లండన్ టూర్ పెట్టుకున్నారు ఈ టూర్ కి ముందు ఆయన ఒక స్పెషల్ డ్రెస్ లో కనిపించి ఆశ్చర్యపరిచారు. దానికి సంబంధించిన ఫోటోలు అన్నీ కూడా సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. జగన్ బ్లూ కలర్ జీన్స్ అండ్ బ్లూ కలర్ షర్టుతో చాలా వెరైటీగా కనిపించారు. ఇదే తరహాలో ట్రెండీ లుక్ తో ట్రెండీ డ్రెస్ తో జగన్ ఫారిన్ టూర్ లో పర్యటిస్తున్న దృశ్యాలు కూడా సోషల్ మీడియాలో ప్రస్తుతం కనిపిస్తున్నాయి.. దీన్ని చూసిన వైసీపీ కార్యకర్తలు, జగన్ అభిమానులు మా నాయకుడు కొత్త ఇమేజ్ తో కనిపిస్తున్నారని ఆనందిస్తున్నారు. తమ నాయకుడు జగన్ యూత్ ఫుల్ ఇమేజ్ తో కనిపిస్తున్నారని కూడా వాళ్ళు చెప్పుకోవడం జరుగుతుంది. అయితే దీని వెనక జగన్ వ్యూహం కూడా ఉందని ప్రచారం అయితే సాగుతోంది. ఏమిటీ ప్రచారం అంటే ఇంతకాలం పెద్దమనిషి తరహాలో జగన్ ఒక డ్రెస్ కోడ్ మెయిన్ టెయిన్ చేస్తూ వచ్చారు. ఇప్పుడు ఆయన డ్రెస్ కోడ్ కూడా మార్చబోతున్నారు అన్న చర్చ కూడా సాగుతోంది. ఇక ఆ డ్రెస్ కోడ్ ట్రెండీగా ఉండేలా చూసుకుంటారు అని కూడా అంటున్నారు. ప్రస్తుతం దేశంలో కానీ ఇతర దేశాల్లో కానీ జెన్ జెడ్ ప్రభావం అధికంగా ఉంది. వాళ్లే ఎన్నికల్లో అత్యంత ప్రభావం చూపించే ఓటర్లుగా మారుతున్నారు. వారు కనుక ఎన్నికల్లో తమ ప్రతాపం చూపిస్తే ఆయా పార్టీలకే విజయం దక్కడం అన్నది కూడా జరుగుతోంది. ఇక జగన్ ప్రస్తుతం వయస్సు 50 ప్లస్ గా ఉంది. ఒక విధంగా రాజకీయంగా ఆయన యువకుడి కిందనే లెక్క అని చెప్పుకున్నా మరో విధంగా చూస్తే ఈ జెడ్ జెడ్ కి వైసిపి కొంత దూరంగా ఉన్నట్టుగానే కనిపిస్తోంది. దాంతో ఆ గ్యాప్ ని తగ్గించాలన్న ఉద్దేశంతోనే జగన్ కొత్త ఆలోచనలు చేస్తున్నారా అని చర్చ సాగుతోంది. అదే విధంగా జగన్ రేపటి రోజున జెన్ జెడ్ ఓటర్లను ఆకట్టుకోవడానికి తనదైన కొత్త వ్యూహాలతో ముందుకు వస్తారని కూడా అంటున్నారు. అందులో భాగమేనా ఈ నయా డ్రెస్, ఈ కొత్త సరికొత్త ట్రెండీ డ్రెస్ అన్న చర్చ అయితే జోరుగా సాగుతోంది. అయితే జగన్ ఎప్పుడు యూత్ తో కనెక్ట్ అవుతూనే ఉన్నారని ప్రత్యేకంగా ఏ రకమైన వ్యూహాలు రూపొందించాల్సిన అవసరం లేదని వైసీపీ నాయకులు చెబుతున్నారు. మొత్తానికి జగన్ పాదయాత్ర అయితే తొందరలో చేయబోతున్నారు. మరి ఆ పాదయాత్రలో జగన్ డ్రెస్ కోడ్ ఏ విధంగా ఉంటుంది, రాబోయే రోజుల్లో ఆయన జెన్ జెడ్ ని ఏ రకంగా ఎట్రాక్ట్ చేస్తారు అన్నది వేచి చూడాల్సి ఉంది.

## యువత దారి తప్పవద్దు - గంజాయి ముఠాలపై ఎస్ఐ అర్జున్ ఉక్కుపాదం



పెనుగంచిప్రోలు, మే 2( వార్త ప్రభ )తప్పు చేయడం సహజం, కానీ దాన్ని దిద్దుకుని సమాజంలో మంచి గౌరవంతో బతకాలని ఒక అన్నలా హితవు పలికి పెనుగంచిప్రోలు ఎస్ఐ అర్జున్.. పెనుగంచిప్రోలు మండలంలో గంజాయి మహమ్మారిని తరిమికొట్టేందుకు ఎస్ఐ అర్జున్ వినూత్న రీతిలో అడుగులు వేస్తున్నారు. అనుమానితులు, వ్యసనాలకు బానిసైన యువతపై నిఘా ఉంచిన ఆయన, తాజాగా నిర్వహించిన తనిఖీల్లో ముగ్గురు యువకులకు గంజాయి సేవించినట్లు నిర్ధారణ అయ్యింది. తోటచర్ల గ్రామానికి చెందిన ముగ్గురు యువకులను గుర్తించిన ఎస్ఐ,అర్జున్ వారికి శిక్షల కంటే ముందు వారి భవిష్యత్తు గురించి ఆలోచించారు. పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, గంజాయి వల్ల కలిగే అనర్థాలు, కుటుంబాలకు కలిగే తీరని లోటు గురించి వారికి అర్థమయ్యేలా కౌన్సిలింగ్ ఇచ్చారు.పోలీస్ అంటే భయం కాదు... భరోసా ....! కేసులు నమోదు చేసి జీవితాలను పాడు చేయడం కంటే, ఒక అన్నలా హితవు పలికి వారిని సరైన మార్గంలోకి తీసుకురావాలని ఎస్ఐ అర్జున్ చూపిన చొరవను స్థానికులు అభినందిస్తున్నారు. “తప్పు చేయడం సహజం, కానీ దాన్ని దిద్దుకుని సమాజంలో మంచి గౌరవంతో బతకాలి” అంటూ ఆయన ఇచ్చిన భరోసా యువతలో మార్పు తెస్తుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పెనుగంచిప్రోలు ఎస్ ఐ హెచ్చరిక మండలంలో గంజాయి అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, యువత ఇలాంటి చెడు వ్యసనాలకు లోనైతే చూస్తూ ఊరుకోబోమని ఈ సందర్భంగా ఎస్ఐ అర్జున్ హెచ్చరించారు.

## అక్షర సత్యాల సరాలు

మోసం చేసే గుణము
హానికరమైన తత్వము
ఎప్పటికైనా ప్రమాదము
వీడితే ప్రయోజనము
నీతి లేని జీవితాలు
నూనె లేని దీపాలు
పరికింప విడ్డూరము
అక్షరాలది సత్యము
అమూల్యమైన బాల్యము
ముత్యంలా బహు శ్రేష్టము
మనిషి వివిధ దశల్లో
అత్యంత కీలకమే
జీవితాల్లో భాగ్యము
స్నేహానికి మించినది




సృష్టిలోనే కానరాదు
గౌరవానికి మూలము
వెన్నుపోటు పొడవరాదు

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

## వాహనాల హెడ్ లైట్ల వెలుగులు ప్రమాదహేతువులు



**విజయవాడ పశ్చిమ మే 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నేడు నగరంలో వాహనాల వినియోగం పెరిగింది. దానితోపాటు రోడ్డు ప్రమాదాలు కూడా పెరిగాయి. అందులో ముఖ్యంగా వాహనాల హెడ్ లైట్లలో అతి కాంతివంతమైన ఎల్ ఇ డి లైట్లు కలిగిన వాహనాల సంఖ్య ఎక్కువగా ఉంటున్నాయి. ఇప్పుడు వాహనాల హెడ్ లైట్లకు అమర్చుతున్న ఎల్ ఇ డి లైట్ల కాంతి నేరుగా ఎదురుగా వస్తున్న వారి కళ్లలో పడటం వల్ల ఎదురుగా ఉన్న రోడ్డు కూడా కనపడని స్థితి. నేడు జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ఇది కూడా ఒక కారణమని భావించవచ్చు. అంతేకాక ఎల్ ఇ డి లైట్ల కాంతి నేరుగా కళ్ళలో పడటం వల్ల కంటిచూపు త్వరగా దెబ్బతినే అవకాశం ఎక్కువ.ఈ విషయాలను దృష్టిలో పెట్టుకుని నగరంలో గత ఐదు సంవత్సరాలుగా వివిధ రకాల సామాజిక సేవాకార్యక్రమాలు చేస్తున్న హరివిల్లు ఫౌండేషన్ వారు శనివారం విజయవాడ నగర ట్రాఫిక్ డి.సి.పి శ్రీమతి. షేక్ షిరీన్ బేగం ని కలసి వాహనాల హెడ్ లైట్ల విషయంలో ఏమయినా పరిష్కార మార్గాలు ఉంటే వాటిని అమలు చేసేవిధంగా చర్యలు చేపట్టవలసిందిగా అభ్యర్థిస్తూ వినతిపత్రం అందజేశారు.అందుకు సానుకూలంగా స్పందించిన డి సి పి షేక్ షిరీన్ బేగం ఈ హెడ్ లైట్ల విషయంలో అన్ని విషయాలు కూలంకషంగా పరిశీలించి త్వరలోనే ఒక పరిష్కారం దిశగా చర్యలు చేపడతామని హామీ ఇవ్వడమే కాక ఇటువంటి సామాజిక అంశాల పట్ల ప్రజలందరూ కూడా బాధ్యతగా ఉండాలని తెలియచేశారు. ఈరోజు ఈ వాహనాల హెడ్ లైట్ల అంశాన్ని డి సి పి దృష్టికి తీసుకువెళ్లిన వారిలో హరివిల్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు,ప్రధాన కార్యదర్శి అయిన డా.శరత్ కుమార్, ఫౌండేషన్ అధ్యక్షులు ఎం.శశికాంత్, కార్యవర్గ సభ్యులు ఎం. బాలసూర్యనారాయణ, జి.ఎన్.బి.అప్పలరాజు, ఎం వి.ఎస్.ఎన్. ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ఎండాకాలం ప్రజల దాహార్తి తీర్చాలన్నా...మున్సిపల్ అధికారుల ధన దాహార్తి తీర్చాల్సిందేనా

**● అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు జోలికి వెల్లని అధికారులు ● అడ్డగోలుగా చలివేంద్రాలు కూల్చి వేత.. మామూళ్లు కోసమేనా...... ● అసలే వేసవి కాలం ఆపై మండుటెండలు ప్రజలు దాహార్తి కూడా చేయనివ్వని వి ఎమ్ సీ అధికారులు**

**(యేమినేని వెంకట రమణ)**

**విజయవాడ పశ్చిమ మే 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇది విననండోయ్ విజయవాడలో చలివేంద్రాలు పెట్టాలన్నా అధికారులు చేతులు తడపాల్సిందే...బాటసారులు ,ప్రయాణికులు గొంతులు తడిపి దాహార్తి తీర్చాలన్నా అధికారులు ధన దాహార్తి ముందుగా తీర్చాల్సిందే.... లేకుంటే అది ప్రజాసేవ ఐనా చేయనివ్వమనే చందంగా చలివేంద్రాలు ధ్వంసం చేసిన వి ఎమ్ సి అధికారులు తమ దృష్టి చలివేంద్రాలపై సారిస్తున్నారు. ఎవ్వరైనా ప్రజాసేవ ఏ రూపంలో చేయాలన్నా ముందుగా తమ జేబులు నింపాలని చాటి చెప్పిన సంఘటన బెజవాడ లో చోటుచేసుకుంది. ఇదెంత విడ్డురమో చూడండి.... పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని శ్రీ మీనాక్షి కన్స్ట్రక్షన్స్ అధినేత పెద్ది రమేష్ అనే వ్యక్తి సుమారు 15 ఏళ్లుగా పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని పలు చోట్ల వేసవిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం స్థానిక పోలీసు అధికారులతో వాటిని ప్రారంభించడం ఆనవాయితీగా వస్తోంది. అలా ఈ వేసవిలో కూడా సుమారు 30 చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. నిత్యం వేలాదిమంది దాహార్తి తీర్చడానికి ఆయన ప్రతిరోజూ వేలాది రూపాయలు వెచ్చించి ప్రజా సేవలో దూచుకు పోతున్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ఎవ్వరి వద్దా చందాలు వసూలు చేయకుండా స్వచ్ఛంద సేవ చేస్తున్న ఆయన ఏర్పాటు చేసిన చలివేంద్రాలు అన్నీ విఎంసీ అధికారులు ధ్వంసం చేయించారు. చలివేంద్రాలు ఎవ్వరు ఏర్పాటు చేసినా ఇప్పటికే ఎవరి అనుమతి లేకుండా సాగుతున్న విషయం తెల్సిందే. ట్రాఫిక్ పోలీసులు అభ్యంతరం చెప్పలేదు..... వీటివల్ల ఇబ్బందులు ఉన్నాయని ఎవ్వరూ ఎలాంటి ఫిర్యాదు చేయలేదు..... ఐనా పెద్ది రమేష్ కి ముందస్తు సమాచారం లేకుండా చలివేంద్రాలు అన్ని ధ్వంసం చేయడం పట్ల స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.విజయవాడలో లక్షలాది ఆక్రమణలు కొన్నిసెంటర్లుపై అధికారులు పెత్తనాలు.... మరికొన్ని సెంటర్లూ రాజకీయ నాయకులు అడ్డాలు గా మారాయి. మురుగు



కాలువలు సైతం అడ్డగోలుగా ఆక్రమించి పక్కా బిల్డింగ్ నిర్మాణం చేపట్టినా తమ జేబులు నిండితే చాలని సరిపెట్టుకొంటున్న అధికారులు వేసవిలో మాత్రమే తాత్కాలిక చలివేంద్రాలు కూల్చిన అధికారులు ధన దాహాన్ని ఎలా అంచనా వేయాలో ........ప్రజలకు చల్లని తాగునీరు అందించడం నేరమా.... ఘోరమైన పనా అంటూ స్థానికులు నోరెళ్ల బెడుతున్నారు. విఎంసీ వారు లక్షలాది రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన చలివేంద్రాలు అలంకార ప్రాయంగా మారాయనే విమర్శలు వచ్చిపడుతున్నాయి. వాటిల్లో నీరు మాత్రమే ఉంటుంది తాగునీరు మాత్రం కాదని ఎందుకంటే ఆ నీరు చల్లదనం లేదని దాహార్తుల గగ్గోలు.... “”అమ్మా పెట్టదు... అడుక్కు తిననీయదు””అనే చందంగా మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు చల్లని తాగునీరు అందించలేరు..... అలా అందించేందుకు ఒప్పుకొరు... ఇప్పటికైనా పెద్ది రమేష్ సేవలు చేయడానికి అధికారులు అనుమతి ఇవ్వాలని పశ్చిమ నియోజకవర్గ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## దుర్గగుడి విస్తరణ ప్రణాళికలో కొండపై అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి

**ప్రభుత్వానికి సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ విజ్ఞప్తి**



**విజయవాడ పశ్చిమ మే 2: (వార్తా ప్రభ ప్రతినిధి)**దుర్గగుడి అభివృద్ధి ప్రణాళికలో కొండపై ప్రాంతంలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి సీనియర్ రాజకీయ నాయకులు శ్రీనివాస్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. దుర్గగుడి కొండపై దేవాలయానికి సమానంగా కొండను చదునుచేసి అత్యధిక సమతల స్థలాన్ని రూపొందించి ఆ ప్రాంతంలో దేవాలయం అభివృద్ధికి, భక్తుల మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత నివ్వాలని ఆయన సూచించారు. ఇంద్రకీలాద్రిపై భవన నిర్మాణాలతో పాటు భక్తులు స్వేచ్ఛగా తిరగడానికి వీలుగా కొండ ఉపరితలాన్ని విస్తరించడం అత్యంత ఆవశ్యకమని ఆకుల శ్రీనివాస్ వివరించారు. అలాగే కొండ అంచులను శాస్త్రీయంగా పటిష్టం చేస్తూ, భక్తుల రద్దీని తట్టుకునేలా విశాలమైన ఓపెన్ ఏరియాలను సృష్టించాలన్నారు. దుర్గగుడి కొండపై ప్రస్తుతం ఉన్న పాత, ఉపయోగంలో లేని కట్టడాలను తొలగించి, ఆ స్థలాన్ని భక్తుల క్యూ లైన్లకు లేదా విశ్రాంతి ప్రదేశాలకు కేటాయించాలనీ ప్రభుత్వానికి సూచించారు. ఇదే రీతిలో మల్టీ-లెవల్ లిఫ్ట్ సిస్టమ్ ని అభివృద్ధి చేయాలని,ఘాట్ రోడ్డుపై ఒత్తిడి తగ్గించడానికి కొండ కింద నుండి నేరుగా పైకి వెళ్లేలా భారీ సామర్థ్యం గల లిఫ్టులు లేదా ఎస్కలేటర్ల సంఖ్యను పెంచాలనీ ఆయన సూచించారు. ఇంద్రకీలాద్రిని మరింత సుందరంగా తీర్చిదిద్దే చర్యల్లో భాగంగా పర్యాటక పరంగా, భక్తుల సౌకర్యార్థం కృష్ణా నది ఒడ్డు నుండి కొండపైకి రోప్ వే ఏర్పాటు చేస్తే అది విజయవాడకు కొత్త శోభను ఇస్తుందన్నారు.మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా అన్నవరం మాదిరిగా కొండకు అనుసంధానంగా ఉన్న ఎత్తైన ప్రదేశాలలో అత్యాధునిక వసతి సముదాయాలను నిర్మించాలని ఆకుల శ్రీనివాస్ సూచించారు. డిజిటల్ క్యూ మేనేజ్‌మెంట్ విధానాన్ని రూపొందించి భక్తులు గంటల తరబడి క్యూలలో వేచి ఉండకుండా, తిరుమల తరహాలో ‘టైమ్ స్లాట్’ దర్శన విధానాన్ని మరింత పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. దుర్గగుడిని అభివృద్ధి అభివృద్ధి చేయడంలో దాతల భాగస్వామ్యాన్ని సైతం ప్రోత్సహించాలని, మల్లేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి నరసింహారావు ముందుకు వచ్చినట్లుగానే ఆలయ ప్రాంగణంలో నిర్మించే మండపాలు, అన్నదాన భవనాల కోసం పెద్ద ఎత్తున దాతలను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం కేవలం నిధుల కోసం చూడకుండా, పారదర్శకమైన పాలనతో దాతలలో నమ్మకాన్ని కలిగించాలన్నారు. విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం కేవలం ఒక దేవాలయం మాత్రమే కాదని,కోట్ల మంది భక్తుల ఆరాధ్య దైవమైన శ్రీ కనకదుర్గమ్మ కొలువున్న దేవాలయం అని పేర్కొన్నారు. అమరావతి రాజధాని ప్రాంతంలో ఒక గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా దుర్గగుడిని సంపూర్ణంగా అభివృద్ధి చేయాలని ఆకుల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి ఆనం





**సంగం మే 02 (వార్తాప్రభ ప్రతినిధి)** మండలంలోని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి శనివారం పలు గ్రామాల్లో పర్యటన చేశారు.ఈ సందర్భంగా వారు తరుణవాయి పడమటిపాలెం గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.తరుణవాయి గ్రామంలో మంత్రికి స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు ముందుగా ఆత్మీయ స్వాగతం పలికారు.అనంతరం హనుమాన్ జంక్షన్ ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు అనంతరం భోజనశాలను మంత్రి ఆనం ప్రారంబించారు. తరుణవాయి గ్రామంలో 72.90 లక్షలతో ఐటిఐ కాలేజీ సిమెంట్ రోడ్డును మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రారంభించారు.గ్రామ ఆయకట్టు పరిధిలో 57.75 లక్షలతో నీటిపారుదల కాలువల మరమ్మత్తు పనులను ఆయన ప్రారంభించారు.రూ. 31.60 లక్షలతో ఇంటింటికి కొళాయి రక్షిత మంచినీటి పథకం పంపు షెడ్ ను మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రారంభించారు.ఈ విధంగా తరుణవాయి గ్రామంలో రూ. 1.62 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధి సంక్షేమ సమపాళ్లలో ప్రజలకు అందేలా మంచి మార్గదర్శకాలతో ముందుకు నడుస్తుందని ఈ సందర్భంగా ప్రజలకు తెలిపారు.



## వల్లభనేనికి ముందుగానే సీం చంద్రబాబు పరామర్శ...

గుడ్లవల్లేరు: **మే 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మండల కేంద్రానికి చెందిన జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, టీడీపీ సీనియర్ నాయకులు వల్లభనేని బాబూరావును శుక్రవారం రాత్రే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరామర్శించారు. అనారోగ్యంతో ఉన్న బాబూరావును ఆయన నివాసానికి వెళ్లి సీఎం పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిపై కుటుంబ సభ్యులతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతం కోసం బాబూరావు పని చేశారు. ఉమ్మడి కష్ణాజిల్లా పార్టీ అధ్యక్షుడిగా పని చేయడంతో పాటు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా సేవలందించారు.

## దేవాలయాలలో హనుమాన్ జయంతి ఉత్సవాలు నిర్వహించుకోవాలి

**పొన్నపల్లి సత్యనారాయణ పిలుపు**



**చెరుకుపల్లి మండలం మే 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సమరసత సేవా ఫౌండేషన్ భట్టిప్రోలు మండల సమావేశం ఐలవరంలో శ్రీ మార్కండేయాశ్వర దేవస్థానంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా సంస్కృతి ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మండల కమిటీ సభ్యులు హిందువుల లో కుల భేదాలు లేకుండా ఐక్యత సాధిస్తూ హిందూ ధర్మ రక్షణకు పాటుబడాలని పిలుపునిచ్చారు. మే 12 తేదీ హనుమాన్ జన్మదిన వేడుకలు ప్రతి రామాలయం, దేవాలయాలలో నిర్వహించుకోవాలన్నారు. 1,31 తేదీలు పౌర్ణమి సామూహిక హారతులు నిర్వహించాలన్నారు.జిల్లా మహిళా కన్వీనర్ బొలగాని విజయలక్ష్మి మాట్లాడుతూ 9వ తేదీ రెండవ శనివారం సత్సంగం ,13, 27 తేదీలలో ఏకాదశి నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించాలని తెలియజేశారు. మహిళలు దేవాలయాలలో వారం వారం భజనలు నిర్వహించాలని సామూహిక హారతి సత్సంగాల్లో పాల్గొనాలని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో , జిల్లా ప్రభుత్వ సంబంధాల ప్రముఖ్ బొలగాని వెంకటేశ్వర్లు, ధర్మ ప్రచారక్ లు జంజనం హేమశంకరరావు, చింతల మురళీకృష్ణ గ్రామ కన్వీనర్ మాచర్ల రంగారావు,రాచాబత్తుని మాధవ కృష్ణ, కౌతరపు సుబ్రహ్మణ్య ప్రసాద్, కొడాలి సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## జన గణన చేసే యెన్యుమరేటర్లకు సహకరించండి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ మరియు చీఫ్ సెన్సస్ ఆఫీసర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ మే 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జన గణన - 2027లో ప్రజలందరూ పాల్గొనాలని విజయవాడ నగరపాలక సంస్థ మరియు చీఫ్ సెన్సెస్ ఆఫీసర్ ధ్యానచంద్ర పిలుపునిచ్చారు. తొలిదశలో భాగంగా మే 1 నుంచి 30వ తేదీ వరకు ఇండ్ల గణన జరుగుతుందని, ఇందులో భాగంగా మొదటి 3 రోజులు ఎన్యూమరేటర్లందరూ వారికి కేటాయించిన ప్రాంతాలను విస్తృతంగా తిరిగి పూర్తి అవగాహన తెచ్చుకుంటారని, తదుపరి ప్రతి ఒక ఎన్యూమరేటర్ వారికి కేటాయించినఅన్ని ఇండ్లను సందర్శించి ప్రజల నుండి వివరాలు స్వీకరిస్తారని, కావున ఇందులో ప్రజలు కీలకభాగస్వాములై ప్రక్రియను విజయవంతం చేయాలని కమిషనర్ కోరారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జనగణనలో తొలిసారిగా డిజిటల్ విధానం అందుబాటులోకి వచ్చిందని.. కీలకమైన జనగణనలో ప్రతి ఒక్కరూ పాల్గొని విధిగాబిల్డింగ్ నంబరు, కుటుంబంలో మొత్తం సభ్యులు, ఇంటి యాజమాన్య స్థితి, తాగునీటికి ప్రధాన వనరు, ఇంటర్నెట్ సౌకర్యం, టీవీ సౌకర్యం ఇలా 34 అంశాలకు సంబంధించినవివరాలను ఎన్యూమరేటర్లకి తెలియపరిచి ఇండ్ల గణన ప్రక్రియ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ది.16.04.2026 నుండి 30.04.2026 వరకు ష్ట్రజూం://ఒవ.ఎవఅంబం.స్త్రశీజ.ఱఅ పోర్టల్లోప్రజలు పొందుపరిచిన వివరాలకు సంబంధించి వారికి వచ్చిన సెల్ఫ్ ఎన్యూమరేషన్ ఐ.డి ని ఎన్యూమరేటర్లకి ఇచ్చిన తర్వాత వారు మీరు పొందుపరచిన వివరాలను చదివి వినిపించిన తరువాత ఏదైనా మార్పులు,చేర్పులు చేయవలసియున్న యెడల ఎన్యూమరేటర్లు సదరు వివరములు సరిచేసి వాలిడేట్ చేస్తారు. ఇండ్ల గణన మరియు జనగణకు సంబంధించి ప్రజలు ఎటువంటి అపోహలు చెందాల్సిన అవసరం లేదని మరియు ప్రభుత్వ పథకాలకు జనగణకు ఎటువంటి సంబంధం లేదని కావున సరైన వివరాలను విధిగా ఎన్యూమరేటర్లకు తెలియజేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ 30 రోజుల కార్యక్రమం సజావుగా సాగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసేలా సమీక్షించి ఇప్పటికే ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. మే 1 నుండి 30 వరకు కలెక్టర్ వారి కార్యాలయములో జనగణన ప్రక్రియ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనున్నట్లు కంట్రోల్ రూమ్ నెంబర్ 9154970454 అందుబాటులో ఉంటుందని ప్రజలు జనగణనకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్న యెడల పై నెంబర్ ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో మీడియా పాత్ర కూడా కీలకమని పేర్కొన్నారు. ఇండ్ల గణనలో ప్రజలందరూ పాల్గొని దేశ ప్రగతి నిర్మాణం లో భాగస్వాములు కావాలని కోరారు.

## సత్యనారాయణపురంలో ఉచితంగా పూల మొక్కల పంపిణీ



**విజయవాడ పశ్చిమ మే 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వేసవికాలంలో ఆహ్లాదక రమైన వాతావరణాన్ని అందించే ఉద్యానవనాలకు ముఖ్య కారణం మొక్కలేనని విజయవాడ నగర పాలక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ (హార్టికల్చర్) చంద్రశేఖర్ అన్నారు. సత్యనారాయణపురం లో శనివారం సాయంత్రం కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాల మేరకు ఉచితంగా పూల మొక్కలను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ మాట్లాడుతూ ప్రజలు కూడా ప్రతి ఇంట్లో మొక్కలను పెంచే అలవాటు చేసుకుని, వారి ఇంటిని ఆహ్లాదకరమైన వాతావరణంగా మార్చుకునే దిశగా విజయవాడ నగర పాలక సంస్థ చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రతి ఒక్కరు కేవలం మొక్కలను పెంచడమే కాకుండా వారి సంరక్షణ చర్యలు కచ్చితంగా పాటించాలని తీసుకున్న ప్రతి మొక్క వారికి ఆరోగ్యకరమైన శ్వాస నందిస్తుందని కావున కేవలం మొక్కను పంపిణీ చేయడమే కాకుండా ప్రజలకు ఆరోగ్యాన్ని కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒన్ ఎర్త్ ఒన్ లైఫ్ ఫౌండర్,మరియు అడ్మిన్ శ్రీమతి లీలాకుమారి ఏలూరి తో పాటు మద్దిరాల కమలాకర్ రావు, వనిత, సరిత, హారతి, కృష్ణవేణి, మాధవి, వసంత, జ్యోత్స్న, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సరఫరా ఏది??

**మహిళలకు కట్టెలు పోయే దిక్కా???**

**ఇబ్బందుల్లో వినియోగదారులు..**

**కొరవడిన ఆర్డీవో, ఎన్ఫోర్స్మెంట్ ఈడి అధికారుల తనిఖీలు.**




**మచిలీపట్నం మే 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం నగరంలో గ్యాస్ ఏజెన్సీల వ్యవహారం తీవ్ర వివాదాస్పదంగా మారింది. అధికారుల ప్రకటనలతో ఉదరగొడుతుంటే ఉండగా, క్రింది స్థాయిలో పరిస్థితి మాత్రం దీనికి పూర్తి భిన్నంగా కనిపిస్తోంది. గ్యాస్ కొరత లేదని జిల్లా కలెక్టర్ చెబుతున్నప్పటికీ, వినియోగదారులు మాత్రం రోజువారీ గ్యాస్ అవసరాల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్ గ్యాస్ సమస్యపై స్పందిస్తూ జిల్లాలో గ్యాస్ కొరత లేదని స్పష్టం చేశారు. ప్రజలు భయంతో ముందుగానే సిలిండర్లు బుక్ చేసుకోవడం వలనే తాత్కాలిక సమస్య ఏర్పడిందని తెలిపారు. అయితే ఈ ప్రకటనలు క్షేత్రస్థాయిలో వినియోగదారుల కొరతను తీర్చడం లేదు. గ్యాస్ అందుబాటులో ఉందని చెబుతున్నా, సుకర్లాబాదులోని సోమేశ్వర ఎంటర్ప్రైజెస్ , చమ్మనగిరిపేట విజేత ఏజెన్సీ, చలరాస్తా సెంటర్ శ్రావ్య ఏజెన్సీలు సరఫరా మాత్రం సకాలంలో చేయడం లేదు. బుకింగ్ చేసి 15 రోజులు గడిచినా సిలిండర్ డెలివరీ ఇవ్వడం లేదు. ఇదేమిటని గ్యాస్ సిబ్బందిని ప్రశ్నించగా డిఎసి,(ఓటిపి) నెంబర్ మెసేజ్ రావాలి అంటూ హితవు పలుకుతున్నారు... గ్యాస్ ఏజెన్సీలు మాత్రం గ్యాస్ ను బ్లాక్ మార్కెట్లో లో యదేచ్ఛగా అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. దీనిని పట్టించుకునే నాధుడు లేక ఏజెన్సీ లు ఆడిందే ఆటగా పాడిందే పాటగా కొనసాగుతోంది. వినియోగదారులు బుకింగ్ చేసుకుంటున్నా, దాదాపు 10--15 రోజులు గడిచినా సిలిండర్ అందడం లేదని ఆరోపిస్తున్నారు. ఈ కారణంగా రోజువారీ వంట పనులు కూడా ఆగిపోతున్నాయని కొంతమంది మహిళలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటిలాగానే మహిళలకు కట్టెల పొయ్యి కష్టాలు తప్పడం లేదు. ఏజెన్సీల నిర్లక్ష్యం వల్లే వినియోగదారులకు గ్యాస్ అందడం లేదని విమర్శలు ఉన్నాయి. నిర్వాహకులు ఫోన్ కాల్స్కు స్పందించకపోవడం,గ్యాస్ సరఫరా పై కనీస సమాధానం కూడా ఇవ్వకపోవడం వినియోగదారులను మరింత ఆందోళనకు గురిచేస్తోంది. గ్యాస్ కొరతను సాకుగా చూపిస్తూ, కొంతమంది ఏజెన్సీలు బ్లాక్ మార్కెట్లో కమర్షియల్ వ్యాపారులకు అధిక ధరలకు డొమెస్టిక్ సిలిండర్లు విక్రయిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అక్రమాల వల్ల సాధారణ వినియోగదారుడే తీవ్రంగా నష్టపోతున్నాడు. గ్యాస్ సరఫరా పర్యవేక్షణ కోసం ప్రభుత్వ అధికారులను నియమించినప్పటికీ, పరిస్థితిలో మార్పు కనిపించకపోవడం గమనార్హం. అధికారులు గ్యాస్ ఏజెన్సీ కబంధహస్తాలలో చిక్కుకొని గ్యాస్ కొరతపై ఆశించిన స్థాయిలో పర్యవేక్షణ జరగడం లేదని విమర్శలు ఉన్నాయి. సోమేశ్వర ఎంటర్ప్రైజెస్ పర్యవేక్షణ అధికారి, విజేత గ్యాస్ ఏజెన్సీ అధికారులు ఏజెన్సీలతో కలిసి వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్యాస్ కొరత లేకపోతే గతంలో మాదిరిగానే గ్యాస్ ను బుక్ చేసుకున్న రెండు రోజుల్లోనే డెలివరీ ఇవ్వచ్చుగా అని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. ప్రజలను ఇబ్బంది పెడుతూ బ్లాక్ మార్కెట్లో అమ్ముకుంటున్న ఏజెన్సీలపై పర్యవేక్షణ పెంచాలి అని నిబంధనలను పాటించని ఏజెన్సీలను రద్దు చేయాలని వినియోగదారులు కోరుతున్నారు. గ్యాస్ కొరత లేదని తెలిపే అధికారులు క్రింది స్థాయిలో గ్యాస్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.రోజు రోజుకి పెరుగుతున్న గ్యాస్ సమస్య పై ఆర్డీఓ ( రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్),ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ( ఈడి /ఇన్ఫోర్స్మెంట్ విభాగం) స్పందించి తక్షణమే రంగంలోకి దిగి గ్యాస్ ఏజెన్సీలపై ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. స్టాక్ వివరాలు, సరఫరా రికార్డులు, బుకింగ్--డెలివరీ మధ్య వ్యత్యాసాలను పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు.

## రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలను ప్రారంభించిన తెలుగుదేశం నాయకులు



**జగ్గయ్యపేట మే 2 (వార్తప్రభ )** పట్టణంలోని ఎస్.జి.ఎస్ కళాశాలలో ఎన్టీఆర్ జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఆర్గనైజర్ గంటా వెంకటేశ్వరరావు సమర్థవంతంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన శాసనసభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం శ్రీ రఘురామ్ రిబ్బన్ కటింగ్ చేసి పోటీలను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా పెద్దలు క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పోటీతత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం, సౌకర్యాలు అందించేందుకు ఎల్లప్పుడూ తమ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మద్ది ప్రభాకర్, ఎస్ కోటేశ్వరరావు, ఎస్ సూర్యనారాయణ, రాజ రాజేశ్వరి, వెంకటరావు, శేషుబాబు, వి మల్లేశ్వరరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌లో అన్నప్రసాద వితరణ చేసిన ఎమ్మెల్యే



**జగ్గయ్యపేట మే 2 (వార్తప్రభ )** పట్టణంలోని కమల సెంటర్‌లో ఉన్న అన్న క్యాంటీన్‌లో, జగ్గయ్యపేట పట్టణానికి చెందిన ఈమన శ్రీనివాసరావు తమ తండ్రి స్వర్గీయ ఈమన వీర రాఘవులు జ్ఞాపకార్థం అన్న క్యాంటీన్‌కు ఒక రోజు అన్నదాన కార్యక్రమాన్ని స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మరియి తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొని, ప్రజలకు స్వయంగా అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ, పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తున్నాయని, ఇలాంటి సేవా కార్యక్రమాలకు ముందుకు వచ్చే దాతలను అభినందించారు.

## బస్టాండ్ సెంటర్లో అగ్నికి ఆహుతైన ట్రాన్స్ఫార్మర్ లు

**విద్యుత్ అంతరాయం అకాల వర్షం**



**అనుమసముద్రం పేట మే 02 (వార్తాప్రభ ప్రతినిధి)** ప్రముఖ యాత్ర స్థలం ఆయన ఏఎస్ పేట మండల కేంద్రంలో శనివారం మధ్యాహ్నం మూడు గంటల పైన ఈదురు గాలులతో కూడిన వర్షం మొదలైంది. గాలులకు తీగలు రాసుకొని మంటలు లేచాయి.మంటలు ట్రాన్స్ఫారం వద్ద పడడంతో ట్రాన్స్ఫారం చుట్టూ ఉన్న చెత్త కాలు కున్నది.దాంతో మంటలు అక్కడే ఉన్న ట్రాన్స్ఫర్కు అంటుకున్నాయి.విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం అందించారు.దాంతో విద్యుత్ నిలిపివేశారు అయినా మంటలు ఉధృతం అయ్యి ట్రాన్స్ఫర్ కాలిపోయింది. పక్క పక్కనే అమర్చి ఉన్న మూడు ట్రాన్స్ఫార్మర్లు కాలిపోయి ఉండవచ్చని అంటున్నారు. దట్టమైన పొగలు రావడంతో ఆ ప్రాంతంలో భయాందోళనలు అలుముకున్నాయి.అగ్ని మాపక అధికారులకు సమాచారం అందించడంతో వాళ్లు వచ్చి ట్రాన్స్ఫార్మర్ను మంటలని అదుపులోకి తీసుకువచ్చారు. ట్రాన్స్ఫార్మర్ల మరమ్మతులు చేసి గానీ కొత్త ట్రాన్స్ఫార్మర్లు గాని వెంటనే ఏర్పాటు చేసి ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# చేనేత కుటుంబాలకు ఊరట.!

**మచిలీపట్నం మే 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చేనేత కళాకారుల కుటుంబాలకు, పవర్ లూమ్ యూనిట్లకు ఉచిత విద్యుత్ హామీని నిలబెట్టుకునే క్రమంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుందని కృష్ణాజిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి సిహెచ్ సాయి ప్రసాద్ తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఏప్రిల్ 01, 2026 నుండి అర్హులైన చేనేత కుటుంబాలకు 2 యూనిట్ల మేర, పవర్ లూమ్ యూనిట్లకు 500 యూనిట్ల మేర ప్రభుత్వం ఇదివరకే ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పథకం అమలుకు చేనేత జౌళి శాఖ ఆంధ్ర రాష్ట్ర ఎనర్జీ డిపార్ట్మెంట్ ల సమన్వయంతో నేటి వరకు సుమారు 50,252 చేనేత కుటుంబాలకు 6,995 పవర్లూమ్ యూనిట్లను అధికారికంగా గుర్తించి ఈ పథకం అమలులో తొలి నెలలోనే 0 విద్యుత్ నిధులు పొందడానికి చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా అధికారి తెలిపారు. దీని ద్వారా నెలకు సుమారు 720 రూపాయలు, సంవత్సరానికి 8,640 రూపాయల వరకు చేనేత కళాకారుల కుటుంబాలకు,1,800 కుటుంబాలకు 21,600 రూపాయల వరకు పవర్ లూమ్ యూనిట్లకు లబ్ధి చేకూరుతుంది. కృష్ణాజిల్లాలో ఎనర్జీ డిపార్ట్మెంట్ వారి సహకారంతో 3,535 మంది అర్హత సాధించి ఈ నెలకు జీరో బిల్లులను పొందారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉచిత విద్యుత్ పథకం అమలు జరగడం పట్ల చేనేత కుటుంబాలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నాయి.

## నిబంధనలు అతిక్రమిస్తే ఎరువుల మరియు విత్తనాల డీలర్ల లైసెన్సు రద్దు”





**ప్రత్తిపాడు, మే 2 :(వార్తా ప్రభ ప్రతినిధి):**ప్రత్తిపాడు మండలంలో యన్. మోహన్ రావు, సహాయ వ్యవసాయ సంచాలకులు , గుంటూరు వారు మరియు మండల వ్యవసాయాధికారిణి షేక్ . సుగుణ బేగం, ఎరువుల మరియు విత్తనాల దుకాణాలను తనిఖీ చేయడం జరిగింది. గుంటూరు ఏ.డి.ఏ.మోహన్ రావు మాట్లాడుతూ రైతులకు ఎరువులు, విత్తనాలు విక్రయించే విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను ఉల్లంఘిస్తే డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎరువుల డీలర్లు అందరూ తమ దుకాణం వద్ద నిత్యం స్టాక్ వివరాలు, ధరల పట్టికను రైతులకు తెలిసేలా బోర్డు పై ప్రదర్శించాలని ఆదేశించారు. ప్రతి విక్రయం తప్పనిసరిగా ఈ - పాస్ మిషన్ ద్వారా ఆధార్ ప్రామాణికరణతోనే జరగాలని, రైతులకు ఒరిజినల్ బిల్లులు అందజేసి వారి సంతకం లేదా వేలి ముద్ర తీసుకోవాలని సూచించారు. ఖరీఫ్ సీజ0న్లో యూరియా, డిఎపి ఎరువుల పంపిణీలో ఎటువంటి కొరత లేదని, రైతులు ఆందోళన పడనవసరం లేదని తెలియజేశారు.రైతుల పట్టాదారు పాస్ బుక్ మరియు ఆధార్ పరిశీలించి, నకలు కాపీని సేకరించిన తరువాతే సాగు విస్తీర్ణం వారీగా , పంట వారీగా, విడతల వారీగా ఎరువులను పంపిణీ చేయాలని తెలిపారు.మండల వ్యవసాయాధికారిణి షేక్ . సుగుణ బేగం మాట్లాడుతూ లైసెన్స్ లో పేర్కొన్న అధికారిక గోదాముల్లో మాత్రమే స్టాక్ నిల్వ చేయాలని, తనిఖీ సమయంలో భౌతిక నిల్వ, ఈ - పాస్ స్టాక్ మరియు రిజిస్టర్ నిల్వలు సరి సమానంగా ఉండాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘిశిచే డీలర్లపై ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ -1955 మరియు ఫెర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ -1985 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమిస్తే లైసెన్స్ ల సస్పెన్షన్ లేదా రద్దుతో పాటు స్టాక్ ను సీజ్ చేస్తామని తెలిపారు.

## దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేనివిధంగా టీడీపీ కార్యకర్తల సంక్షేమం కోసం ప్రత్యేక నిధి

**రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టీడీపీ బూత్ కన్వీనర్ కుటుంబానికి రూ.5లక్షల బీమా సొమ్ము చెల్లింపు**



**ఇబ్రహీంపట్నం,మే 02 (వార్తా ప్రభ ప్రతినిధి):**దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని విధంగా తెదేపా కార్యకర్తల సంక్షేమ నిధిని టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేష్ ఏర్పాటు చేశారని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు.రోడ్డు ప్రమాదంలో మరణించిన తెదేపా బూత్ కన్వీనర్ కుటుంబానికి రూ.5 లక్షల బీమా మంజూరు కాగా, ధ్రువీకరణ పత్రాలను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ శనివారం అందజేశారు.ఇబ్రహీంపట్నంకు చెందిన చెందిన ఎనికేపల్లి సురేష్ ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఈ నేపథ్యంలో మృతుని భార్య ప్రియాంకకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమనిధి నుంచి రూ.5లక్షలు మంజూరయ్యాయి.విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో బీమా సొమ్ము చెల్లింపు పత్రాలను, నారా లోకేష్ సందేశ పత్రాన్ని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఆమెకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ టీడీపీ కార్యకర్తలకు సీఎం చంద్రబాబు గారు, టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ అండగా నిలుస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**ముఖ్యఅతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన జంపాల సీతారామయ్య**



**ఇబ్రహీంపట్నం,మే 02 (వార్తా ప్రభ ప్రతినిధి):** మండల పరిధిలోని జూపూడి గ్రామంలో కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు నిర్వాహకులు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య హాజరయ్యారు. స్వయంగా అన్నదానం చేసి అన్నదాన సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కమిటీ సభ్యులు జంపాల సీతారామయ్యకి స్వాగతం పలికారు. స్వామివారి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమం అనంతరం ఘనంగా సత్కరించి ఆశీర్వచనాలు,ప్రసాదాలు అందజేశారు.

## కామ్రేడ్.కె.రామక్రిష్ణ కి మాతృ వియోగం.

**ప్రగాఢ సానుభూతి తెలిపిన సీనియర్ జర్నలిస్ట్ నాయకులు బోళ్ల రవి**



**పెనుగంచిప్రోలు, మే 2( వార్త ప్రభ )**ఈ దేశానికి విప్లవ వీరున్ని అందించిన మాతృమూర్తి కాకా గౌరమ్మ, భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ తల్లి అనారోగ్య కారణం వల్ల స్వర్గస్తులైనారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రెస్ క్లబ్ కార్యదర్శి బోళ్ల. రవికుమార్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## లింగాల గ్రామం లో ఎస్ సి కాలనీ నుండి మెటల్ రోడ్డు ఏర్పాటు...

**రైతులతో కలిసి పరిశీలించిన టిడిపి నేత తొండపు జనార్ధన్**



**పెనుగంచిప్రోలు, వత్సవాయి, మే 2( వార్త ప్రభ )** వత్సవాయి మండలంలో లింగాల గ్రామంలో ఎస్ సి కాలనీ నుండి వత్సవాయి మెయిన్ రోడ్డు వరకు మెటల్ రోడ్డు నిర్మాణం పూర్తైన సందర్భంగా గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్, జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్దన్ శనివారం గ్రామాన్ని సందర్శించి, సంబంధిత రైతులతో కలసి వారి ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రహదారి నిర్మాణం వల్ల గ్రామ ప్రజలకు, ముఖ్యంగా రైతులకు రవాణా సౌకర్యం మెరుగుపడిందని, పంటల రవాణా సులభతరం అవుతుందని తెలిపారు. గ్రామాభివృద్ధికి ఇలాంటి మౌలిక వసతులు ఎంతో అవసరమని, భవిష్యత్తులో కూడా ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలకు కృషి కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, రైతులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భారత్ సోల్జర్స్ ఫౌండేషన్ 6వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వృద్ధులకు నిత్యవసర సరుకుల పంపిణీ



**జగ్గయ్యపేట మే 2(వార్తప్రభ )**భారత్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శ్రీరామ్ సింగ్ ఫౌండేషన్ ఆరో వార్షికోత్సవం మరియు వారి కుమారుడు జన్మదిన సందర్భంగా జగ్గయ్యపేట లోని తొర్రగంటపాలెం నందు వృద్ధాశ్రమంలో వృద్ధులకు నిత్యవసర సరుకులు, ఆంధ్ర అతిధి పచ్చళ్ళు పంపిణీ చేశారు మరియు మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా వృద్ధులు మరియు వృద్ధాశ్రమం సభ్యులు శ్రీరామ్ సింగ్ కుమారునికి ఆశీర్వదించి నిత్యవసర సరుకులు, ఆంధ్ర అతిధి పచ్చళ్ళు వితరణ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ సింగ్ మాట్లాడుతూ 2020 లో భారత్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆవిర్భావం నుండి ప్రతి సంవత్సరం నిరుపేదలకు అభాగ్యులకు అన్న వితరణ చేస్తూ ఈ సంవత్సరం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు సహాయం చేయుట తల్లితండ్రుల దీవెనలతో మరియు దేవుని కృప వలన చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ప్రజలకు పిలుపునిస్తూ ప్రతి ఒక్కరూ తమ వంతుగా జన్మదిన, పెళ్లిరోజు, విద్యా, ఉద్యోగం లో విజయం సాధించుట వంటి కార్యక్రమాలలో వృద్ధులకు, వికలాంగులకు, అభాగ్యులకు, నిరుపేద విద్యార్థులకు సహాయము చేయాలని మరియు చెట్లు నాటాలని తెలిపారు.

## చక్కా నానికి శుభాకాంక్షలు తెలిపిన ఎంమ్మెల్యే తాతయ్య



**జగ్గయ్యపేట మే 2 (వార్తప్రభ )** ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఐటి వింగ్ ,సభ్యత్వ నమోదు కమిటీ చైర్మన్ గా నియమితులైన చక్కా సూర్యప్రకాష్ (నాని)కి ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు ఇల్లూరు లక్ష్మయ్య ఇచ్చిన నియమకపత్రాన్ని ఎమ్మెల్యే చేతులు మీదుగా తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ మహాసభ రాష్ట్ర కమిటీలో ఇచ్చిన పదవిని ఆర్యవైశ్యుల అభ్యున్నతికి సద్వినియోగం చేయాలని అన్నారు.అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని మహాసభ బలోపేతం కోసం మరింత కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు బొగ్గవరపు రాజారావు, జిల్లా ఆర్యవైశ్య సంఘం ట్రెజరర్ కొత్తమాసు రామారావు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మానేపల్లి బ్రహ్మం , పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన పథకమునకు విరాళం



**జగ్గయ్యపేట మే 2 (వార్తప్రభ )** మండలము తిరుమలగిరి గ్రామములో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానము నందు జరుగుచున్న నిత్యాన్నదాన పథకమునకు హైదరాబాద్ వాస్తవ్యులు తమ్మిన ఎల్ .వి . కృష్ణారావు నీలిమ కుమార్తె తమ్మిన సాత్విక రూ.25,116/- రూపాయల విరాళముగా అందజేసియున్నారు. వారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా సిబ్బంది శ్రీ స్వామి వారి ప్రసాదములు అందజేయుట జరిగినది. అని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ గుమ్మా వెంకటేష్, సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి వారు తెలియజేసియున్నారు.

## 454మంది రోగులకు ఉచిత వైద్యం...





**గుడ్లవల్లేరు: మే 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు, ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ సి.ఎల్.వెంకట్రావు ఆధ్వర్యంలో గుడ్లవల్లేరు వైద్య శిబిరంలో శనివారం ఉచిత వైద్య పరీక్షలు చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 454మందికి రోగులకు వైద్యులు వైద్య పరీక్షలు చేశారు. గ్యాస్ట్రో ఎంట్రాలజీ ఆరోగ్య సమస్యలున్న రోగులకు డాక్టర్ సి.ఎల్.వెంకట్రావు, దంత సమస్యలకు ఏలూరు సెయింట్ జోసఫ్ డెంటల్ వైద్యులు, గుండె సంబంధ వ్యాధులకు విజయవాడ సీవీఆర్ మల్టీ స్పెషాల్టీ హాస్పటల్ వైద్యులు తమ వైద్య సేవలను రోగులకు అందించారు. అనంతరం ఉచిత మందులను పంపిణీ చేశారు. ఆదివారం వచ్చే రోగులకు విజయవాడ కామినేని హాస్పటల్, విజయవాడ ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి, గుడివాడ హోమియో డాక్టర్ భవాని, గుడ్లవల్లేరు ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి, హైదరాబాదు మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ హరిహర్ వైద్య పరీక్షలు చేయనున్నట్లు డాక్టర్ వెంకట్రావు తెలిపారు.

## సుజనా ఫౌండేషన్ మొబైల్ మెడికల్ క్యాంప్ కు ఆదరణ..



**విజయవాడ పశ్చిమ మే 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పశ్చిమ నియోజకవర్గంలోని భీమనవారిపేట లో నిర్వహించిన సుజనా ఫౌండేషన్ మొబైల్ మెడికల్ క్యాంపుకు అపూర్వ స్పందన వచ్చింది... 46, 47 డివిజన్ల ప్రజల కోసం సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొబైల్ మెడికల్ వ్యాన్ల ద్వారా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు.., శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన మెడికల్ క్యాంపు లో స్తానిక ప్రజలు విస్తృతంగా పాల్గొన్నారు.. క్యాంప్ ద్వారా పలు ఆరోగ్య సమస్యలకు సంబంధించిన వైద్య పరీక్షలు, చికిత్స సహాయం తో పాటు మందులు కూడా ఉచితంగా అంద చేశారు. ఈ క్యాంపులో వివిధ విభాగాల సీనియర్ వైద్యుల కన్సల్టేషన్ తో పాటు ఈసీజీ, ఎక్స్ రే, 2డీ ఎకో , తదితర పరీక్షలు ఉచితంగా నిర్వహించారు.. శంకర్ నేత్ర చికిత్సాలయ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. పీవీఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ వారి మెడికల్ టీమ్ క్యాంప్ కు సహకరించారు... సిద్ధార్థ దంత వైద్య కళాశాల వైద్యులు దంత వ్యాధుల కి సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సుజనా ఫౌండేషన్ ప్రతినిధులు కిరణ్, వెంకట రమణ, హరీష్ ,ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, 46వ డివిజన్ టిడిపి ప్రెసిడెంట్ గుర్రంకొండ, పోతినేని లోకేష్, 47 వ డివిజన్ టిడిపి ప్రెసిడెంట్ నాగోతి రామారావు , జనసేన సిటీ సెక్రెటరీ ఆఖరపు విజయ్ కుమారి , సుజనా మిత్ర లు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా మానవ హక్కుల సంఘం అధ్యక్షుడిగా కేకే చారి ఎన్నిక.



**జవహర్ నగర్ మే 02: ( వార్తా ప్రభ)**మేడ్చల్ జిల్లా యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ లీగల్ అవేర్నెస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ కు చెందిన కేకే చారి మానవ హక్కుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కేకే చారి మాట్లాడుతూ పేద ప్రజలకు గరీబోళ్లకు ఈ పదవి ద్వారా మరింత సహకారం, సేవలు అందిస్తానని తెలిపారు. అనంతరం శనివారం బాధ్యతలు స్వీకరించారు. మల్కాజ్గిరి డివిజన్ ఏసిపి చక్రపాణి సిఐ ఆంజనేయులు చేతుల మీదుగా ఆయన ఈ నియామక పత్రాన్ని అందుకున్నారు. మానవహక్కుల పరిరక్షణతో పాటు ప్రజలకు చట్టపరమైన అవగాహన కల్పించేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ డి. కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బూత్ లెవల్ ఏజెంట్ల నియామకం

**వెరిఫికేషన్ ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి: మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు**





**విజయవాడ పశ్చిమ మే 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పార్టీ సంస్థాగత బలోపేతం మరియు డిజిటలైజేషన్ ప్రక్రియలో భాగంగా, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేడు కీలక సమావేశం నిర్వహించారు. బ్రాహ్మణ వీధిలోని పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, నియోజకవర్గ ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ నూతన కమిటీల నియామకం, డిజిటలైజేషన్ మరియు వెరిఫికేషన్ ప్రక్రియపై, బూత్ లెవల్ ఏజంట్ల నియామకం పై సుదీర్ఘంగా చర్చించారు.

**వెరిఫికేషన్ ప్రక్రియపై దిశానిర్దేశం:**ఈ సందర్భంగా వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పార్టీ అనుబంధ విభాగాల్లో నియమితులైన ప్రతి ఒక్కరి వివరాలను ఇప్పటికే డిజిటలైజేషన్ చేయడం జరిగిందని తెలిపారు. డిజిటలైజేషన్ పూర్తయిన తర్వాత, పార్టీ అధికారిక లింక్ ద్వారా రిజిస్టర్డ్ మొబైల్ నంబర్కు వచ్చే ఓ టి పి తో లాగిన్ అయ్యి, కమిటీ సభ్యుల పేరు, ఫోటో మరియు ఇతర వివరాలను సరిచూసి వెరిఫికేషన్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. పార్టీ యంత్రాంగాన్ని బలోపేతం చేసేందుకు ఈ ప్రక్రియ అత్యంత కీలకమని, ఎక్కడైనా పెండింగ్లో ఉంటే యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.

**బూత్ లెవల్ ఏజెంట్ల నియామకం:** పార్టీ గెలుపులో బూత్ లెవల్ ఏజెంట్లు వెన్నెముక వంటివారని వెలంపల్లి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని అన్ని బూత్లలో ఏజెంట్ల నియామకాన్ని తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. త్వరలో జరగనున్న ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సవరణ ప్రక్రియలో ఏజెంట్లు క్రియాశీలకంగా వ్యవహరించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడంలో బాధ్యత తీసుకోవాలని కోరారు. క్రమశిక్షణతో పనిచేసి, పార్టీ ఇచ్చే ప్రతి పిలుపును క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి విజయానికి కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, క్లస్టర్ అధ్యక్షులు మరియు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఆక్రమణల పై కొరడా

- ఫుట్ పాత్ పై చిరు వ్యాపారాల తొలగింపు
- భారీగా మోహరించిన పోలీసులు
- తీరనున్న ట్రాఫిక్ కష్టాలు
- ఆక్రమణల తొలగింపును వ్యతిరేకించిన చిరు వ్యాపారులు, సీఐటీయూ నాయకులు
- రింగ్ సెంటర్ లో ఉద్రిక్త వాతావరణం





**ఇబ్రహీంపట్నం,మే 02 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ లో ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపునకు పోలీసులు, మున్సిపల్ అధికారులు శనివారం ఉదయం శ్రీకారం చుట్టారు. ఇటీవల రింగ్ సెంటర్ మొత్తం ఆక్రమణలతో నిండిపోవడంతో విజయవాడ – – హైదరాబాద్ జాతీయ రహదారి కుచించుకుపోయింది. అంతేకాకుండా రింగ్ విస్తీర్ణం ఎక్కువగా ఉండటంతో వాహనాలు రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. దీంతో తరచూ ట్రాఫిక్ స్తంభించడమే కాకుండా రోడ్డు ప్రమాదాలూ జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు ఇటీవల జాతీయ రహదారిపై బ్లాక్ స్పాట్ లను పరిశీలించారు.ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ లో ఫుట్ పాత్ పై చిరు వ్యాపారులు, హాకర్ల ఆక్రమణలను, ట్రాఫిక్ స్తంభించడానికి, ప్రమాదాలు జరగడానికి గల కారణాలను గుర్తించారు. ఫుట్ పాత్ ఆక్రమణలు తొలగించాలని, రింగ్ నిడివి తగ్గించి ఫుట్ పాత్ తొలగించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలోనే నాలుగు రోజుల క్రితం మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాసులు, ఇబ్రహీంపట్నం సీఐ ఎ.సుబ్రహ్మణ్యం రింగ్ సెంటర్ లో ఆక్రమణల తొలగింపునకు పరిశీలించి ఆక్రమణదారులను హెచ్చరించారు. శనివారం ఉదయం ఆక్రమణల తొలగింపునకు రంగం సిద్ధం చేశారు. పోలీసులు భారీగా రింగ్ సెంటర్ కు చేరుకుని మోహరించగా మున్సిపల్ సిబ్బంది ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపును ప్రారంభించారు. మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఫుట్ పాత్ ను పొక్లెయిన్ తో తొలగించారు.హైదరాబాద్ బస్టాప్ వైపు ఫుట్ పాత్ ను ఆక్రమించిన హాకర్లు, చిరు వ్యాపారాలను తొలగిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న సీఐటీయూ నాయకులు చిరు వ్యాపారులకు అండగా నిలిచారు. చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపకుండా తొలగించడం సరికాదన్నారు. మున్సిపల్, పోలీసు అధికారుల తీరును వ్యతిరేకించారు. భారీ పోలీస్ బందోబస్తు మధ్య ఆక్రమణలు తొలగించడం, చిరు వ్యాపారులు, సీఐటీయూ నాయకులు అక్కడికి చేరుకోవడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.

# విద్యా కుసుమాలకు సత్కారం





**ఇబ్రహీంపట్నం, మే 2 (వార్తా ప్రభ ప్రతినిధి):** పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యా కుసుమాలను ఉపాధ్యాయులు, విద్యార్థులు శనివారం ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మండల ప్రథమ స్థానంలో నిలిచిన మూలపాడు జడ్పీ హైస్కూల్ విద్యార్థిని ఎన్.భవ్యరత్న (576/600)ను, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ఎస్.జస్వంతి (574/600), పి.బేబీరాణి (568/600), వారి తండ్రులను దుశ్శాలువాలతో సత్కరించి అభినందించారు. ప్రధానోపాధ్యాయుడు డేవిడ్ రాక్ ఫెల్లర్, ఉపాధ్యాయులు బి.ఆదిలక్ష్మి, రికార్డు అసిస్టెంట్ పద్మ, ఒకేషనల్ టీచర్ నాగేశ్వరరావు, మూలపాడు క్లస్టర్ సీఆర్ఎం టీచర్ డి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**కొండపల్లిలో..**కొండపల్లి జడ్పీ బాలికల హైస్కూల్ ప్లస్ లో ప్రథమ, మండల స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచిన ఆనం వెంకట తన్మయి (574/600), పాఠశాల స్థాయిలో ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ఎం.హస్మిత (563/600), డి.అక్షయ శ్రీ (559/600)లను ఉపాధ్యాయులు శనివారం దుశ్శాలువాలతో సత్కరించి అభినందించారు. ఇన్ చార్జి హెచ్ ఎం ఎం.సుహాసిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే



**జగ్గయ్యపేట మే 2 (వార్తప్రభ )** మండలం, చిల్లకల్లు – విజయవాడ జాతీయ రహదారిపై రైల్వే బ్రిడ్జి సమీపంలో విజయవాడ నుండి జగ్గయ్యపేటకు వస్తున్న ఆర్టీసీ బస్సు, లారీ ఢీకొన్న ప్రమాదంలో పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.విషయం తెలుసుకున్న శాసనసభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని గాయపడిన వారిని పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## తాగునీటిలో తగు మోతాదులో క్లోరినేషన్...



**గుడ్లవల్లేరు: మే 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తాగునీటిలో వాడేటు వంటి క్లోరినేషన్ విధానాన్ని తగు మోతాదులో వినియోగించాలని ఉద్యోగులకు ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ సూచించారు. మండలంలోని వేమవరంలో శనివారం మంచినీటి ట్యాంకులను పరిశీలించారు. ఈ నీటిని వినియోగిస్తే... ఎవ్వరికీ ఎటువంటి ఇబ్బంది కలుగకుండా గ్రామ ప్రజలకు శుభ్రతగా నీటిని అందజేయాలని సిబ్బందికి సూచించారు. తదనంతరం చెత్త సంపద కేంద్రాలను పరిశీలించారు. తడి మరియు పొడి చెత్తలను వేరు వేరుగా ఉండేటువంటి గదులను గమనించారు. జాతీయ ఉపాధి హామి పనులని గమనించి పనులను సరైన పరిమాణంలో చేస్తున్నారా? లేదా అని గ్రామ కార్యదర్శి పామర్తి దుర్గా నాగ మల్లేశ్వరరావును అడిగి తెలుసుకున్నారు. ఉపాధి కూలీల హాజరును గమనించారు. అదే గ్రామంలో విలేజ్ హెల్త్ సెంటర్లో సరైన మందులు ఇచ్చేటువంటి రికార్డులను పరిశీలించారు. అన్ని రకాల వ్యాధులకు సరియగు మందులు అందుతున్నాయా? లేదా అని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు ఎవరకి ఎటువంటి ఇబ్బంది కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎటువంటి తప్పు అనేది జరగకుండా చూసుకోవాలని ఎంపీడీఓ ఇమ్రాన్ ఆదేశించారు.

## పక్షవాతం బాధితురాలికి ఇంటి వద్దే పెన్షన్ అందజేత

**నిబద్ధతతో సేవలందించిన ఇంజనీరింగ్ అసిస్టెంట్కు ప్రశంసలు**




**చేజర్ల మే 02 (వార్తాప్రభ)** చేజర్ల మండలంలోని నెర్నూరు గ్రామపంచాయతికి చెందిన పెన్షనర్ శ్రీమతి దాడిబత్తిన రమణమ్మ పక్షవాతం కారణంగా తీవ్రమైన అనారోగ్యం తో బాధపడుతూ ప్రస్తుతం నెల్లూరులో నివసిస్తున్నారు.ఆమె నిలబడలేని పరిస్థితిలో ఉండటాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అందించే పెన్షన్ సేవలను ఆమెకు సులభంగా అందించేందుకు నెర్నూరు గ్రామ సచివాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న శ్రీమతి అరుణ స్వయంగా నెల్లూరుకు వెళ్లి ఆమె నివాసంలోనే పెన్షన్ను అందజేశారు.ప్రజల అవసరాలను గుర్తించి వారివద్దకే వెళ్లి సేవలు అందించడం ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల పట్ల తన నిబద్ధతను ఆమె చాటిచెప్పారు.ఈ సందర్భంగా గ్రామస్థులు మరియు ఉన్నతాధికారులు శ్రీమతి అరుణ సేవా భావాన్ని అభినందిస్తూ ప్రశంసలు వ్యక్తం చేశారు.ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరువ కావాలని లక్ష్యంగా తీసుకుని పనిచేస్తున్న సచివాలయ సిబ్బంది ఇలాంటి సేవలు అందించడం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## పద్మశ్రీ శోభారాజ్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం, అన్నమ స్వరార్చన కార్యక్రమం

**అన్నమయ్యపురం,మే 2 (వార్తాప్రభ):**పద్మశ్రీ డా. శోభారాజు ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహించే అన్నదానం--అన్నమ స్వరార్చన కార్యక్రమంలో భాగంగా 618వ అన్నమాచార్య జయంతిని పురస్కరించుకుని స్వరార్చన, నృత్యార్చన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.మధ్యాహ్నం భక్తులకు అన్నదాన ప్రసాదం పంపిణీ చేయగా, సాయంత్రం విష్ణు సహస్రనామం, లక్ష్మీ అష్టోత్తరం,అన్నమయ్య అష్టోత్తరం,అన్నమ గాయత్రితో కార్యక్రమం ప్రారంభమైంది.అన్నమాచార్య భావనా వాహిని శిష్యులు స్వరార్చన చేయగా,నృత్య మయూరి కళా నికేతన్ శిష్యులు గణపతి కీర్తన,నారాయణతే నమో,ఇందరికీ అభయంబు తదితర సంకీర్తనలను నృత్యరూపంలో ప్రదర్శించి ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా డా. శోభారాజు మాట్లాడుతూ అన్నమయ్య సంకీర్తనలు భక్తి, సాహిత్య సౌందర్య సమ్మేళనమని, శతాబ్దాల తరువాత కూడా ప్రజలలో భక్తి భావాన్ని పెంపొందిస్తున్నాయని తెలిపారు. కార్యక్రమం అనంతరం కళాకారులను సత్కరించి, స్వామివారికి మంగళహారతి సమర్పించి ప్రసాద వితరణతో ముగించారు.

## దాన్యం కొనుగోలు కేంద్రలను సందర్శించిన టీడీపీ నాయకులు



**రెడ్డిగూడెం మే, 2(వార్తాప్రభ ప్రతినిధి ):**రెడ్డిగూడెం గ్రామంలో అకాల వర్షం, వడగండ్ల వాన కురిసిన నేపథ్యంలో పరిస్థితిని సమీక్షించేందుకు తెలుగుదేశం పార్టీ నాయకులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు.కేంద్రం వద్దకు చేరుకున్న నాయకులు అక్కడి పరిస్థితులను పరిశీలించి, నిల్వ ఉంచిన ధాన్యాన్ని పరిశీలించారు. వాతావరణ మార్పుల కారణంగా రైతుల్లో ఏర్పడిన ఆందోళనపై వారు రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రైతుల మిత్రుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ, ధాన్యపు కొనుగోళ్లను మరింత వేగవంతం చేయడానికి చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతుల నుండి ధాన్యం కొనుగోలు జరిగేలా అధికారులతో సమన్వయం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు. కొనుగోలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి అవుతుందనే నమ్మకంతో రైతులు ఊరట పొందారు.

## రాజకీయాల్లో విలువలకు నిలువెత్తు నిదర్శనం కోడెల శివప్రసాద్ ..

**ఎన్టీఆర్ జిల్లా,తెలుగు యువత ఉపాధ్యక్షులు పైడమర్ల కిరణ్ కుమార్ రెడ్డి .**



**రెడ్డిగూడెం మే 2(వార్తాప్రభ ప్రతినిధి ):**రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకుని,పల్నాటి పులి గా ప్రజల గుండెల్లో నిలిచిన వ్యక్తి,ఆత్మీయులు డాక్టర్ కోడెల శివప్రసాద్ రావు అని ఎన్టీఆర్ జిల్లా తెలు గుయువత ఉపాధ్యక్షులు పైడమర్ల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.జయంతి సందర్భంగా వారి స్మృతికి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వైద్యుడిగా సేవ చేస్తూనే, ప్రజానేతగా సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉండి, నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పరితపించిన మహోన్నత వ్యక్తి ఆయన అని అన్నారు.తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం ఆయన చేసిన కృషి, పల్నాడు అభివృద్ధిలో ఆయన పోషించిన పాత్ర చిరస్మరణీయం అని కొనియాడారు .నిబద్ధత కలిగిన కార్యకర్తగా, సమర్థుడైన మంత్రిగా, సభాపతిగా ఆయన అందించిన సేవలు నేటికీ స్ఫూర్తిదాయకం అని కోడెల భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన ఆశయాలు, పార్టీ పట్ల ఆయనకున్న అంకితభావం మనందరిలో ఎప్పటికీ సజీవంగా ఉంటాయని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో..డి సి –వైస్ చైర్మన్,నరేడ్ల బాలకృష్ణారెడ్డి,రెడ్డిగూడెం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు,ఉయ్యూరు రామ్మోహన్ రెడ్డి.మరియుపరసా. కిరణ్ తదితరులు ఆయన స్మృతికి నివాళులర్పించారు.

# నేటికి బుద్ధుని బోధనలే ప్రపంచానికి శరణ్యం..!



**గుడివాడ,మే 2 (వార్తాప్రభ) :** స్థానిక బౌద్ధారామం వద్ద ఆదిమాంధ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు పొంగులేటి జయరాజు, పిరమిడ్ ధ్యానకేంద్రం నిర్వహురాలు రాజాకుమారిల అధ్వర్యంలో శుక్రవారం బుద్ధుని 2570వ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక బౌద్ధ స్తుపం వద్ద బౌద్ధ చైత్యమూ వద్ద బుద్ధుని విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రపంచానికి గౌతమ్ బుద్ధుడు జ్ఞాన సంపదను అందించారని, ఆశాస్త్రీయత మూఢనమ్మకాల వైపు కాకుండా శాస్త్రీయత వైపు నడవాలని వ్యక్తి అభివృద్ధితో పాటు ప్రపంచశాంతి బౌద్ధ ధర్మ లక్షణమన్నారు. నేటికి బుద్ధుని బోధనలే ప్రపంచానికి శరణ్యమన్నారు. ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప మహోన్నత వ్యక్తి గౌతమ్ బుద్ధుడన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డు విల్సన్ (చంటి), నీలం ప్రభకర్, రుద్రపాటి శ్రీను, జి.స్వర్ణలత, కోలుసు రాజా, పిరమిడ్ వాణి, మహబూబి తదితరులు పాల్గొన్నారు.

# 6 నుండి యోగ శిక్షణ తరగుతులు

**గుడివాడ,మే 2 (వార్తాప్రభ) :** భారత వికాస్ పరిషత్ మరియు మను సేవా సంఘంల ఆధ్వర్యంలో ఈ నెల ఆరవ తేదీ ఉదయం 6 గం॥కు గుడివాడ –కైకాల కళా మండపంలో నిర్వహించే వేసవి యోగ శిక్షణ తరగతులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహుకులు నవోదయ శ్రీనివాస్, లీలావతీ లు విజ్ఞప్తి చేశారు. స్థానిక కైకాల కళా మండపంలో యోగా శిక్షణ తరగతుల వారు మీడియాతో మాట్లాడుతూ ఉచితంగా అందించే యోగ, ప్రాణాయామ, ధ్యాన తరగతులను ప్రతి ఒక్కరు సద్వినియోగ పర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షుడు సామి రామ్మోహన్రావు, కార్యదర్శి తిరుపాల్ గుప్తా, కోశాధికారి పెద్దింటి రాధాకృష్ణమూర్తి, రూప్ చంద్ జైన్, అర్జా ప్రసాద్, కె.వి, ఎం. శివరామకృష్ణ, కొలుసు రవి తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ప్రిజ్ ను అందజేసిన బొగ్గరపు..



**గుడివాడ,మే 2 (వార్తాప్రభ) :** శనివారం శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య ప్రముఖులు బొగ్గరపు తిరుపతయ్య కుమారుడు బొగ్గరపు విజయ్ కుమార్ జ్ఞాపకార్థం కేటీఆర్ కాలేజీ రోడ్డులోని శిరీష రెహాబ్లిటేషన్ మానసిక వికలాంగుల చిన్నారుల పునరావాస కేంద్రం నందు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని కూలింగ్ వాటర్ ప్రిజ్ ను అందజేశారు. ముఖ్య అతిథిగా ఎన్టీఆర్ స్టేడియం మాజీ జాయింట్ సెక్రటరీ పర్వతనేని ఆనంద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు జాజుల మునీంద్ర, జాజుల తాతారావు, పుట్టి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# పెడన నియోజకవర్గంలో 32 వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక....



**కృత్తివెన్ను,మే 2 (వార్తాప్రభ) :** పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ సమక్షంలో వైసిపి నుంచి టిడిపిలోకి చేరికలు ఎన్డీఏ కూటమి అభివృద్ధి చూసి అధికార పార్టీ వైపు అడుగులు... పెడన నియోజకవర్గం బంటుమిల్లి మండలం పెద్ద తుమ్మిడి గ్రామం నుండి 8 కుటుంబాలు మరియు ములపర్రు గ్రామంలో 12 కుటుంబాలు పెడన మండలం కొంగంచర్ల పంచాయతీ 7 కుటుంబాలు, కృత్తివెన్ను మండలంలో కొమాళ్ళపూడి గ్రామంలో 5 కుటుంబాలు మొత్తం 32 వైసిపి కుటుంబాలు శనివారం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జరుగుతున్న అభివృద్ధిని చూసి టిడిపి వైపు ఆకర్షితులైనట్లు పార్టీలో చేరిన నేతలు చెబుతున్నారు. గత వైసిపి ప్రభుత్వం లో రాష్ట్రం అభివృద్ధి జరగలేదని కూటమీ ప్రభుత్వం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వేగంగా అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. పెడన నియోజకవర్గాన్ని అందరి సహకారంతో సమిష్టిగా అభివృద్ధి చేసుకుందామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ హసిన్ బిగ్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



శనివారం శాఖా గ్రంధాలయం రాజేంద్రనగర్ నందు వేసవి శిక్షణ శిబిరాలు 5వ రోజు సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులతో కథలు చదివించడం జరిగినది అలాగే క్యారమ్స్ ఆడించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకురాలు పి శాంతి, సిబ్బంది, పాఠకులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

–గుడివాడ,మే 2 (వార్తాప్రభ) :

# ఘనంగా 'చల్లని మజ్జిగ' పంపిణీ కార్యక్రమం






**గుడివాడ,మే 2 (వార్తాప్రభ) :** స్థానిక తారకరామా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం బి.ఎస్.ఎన్.ఎల్ ఆఫీస్ వద్ద ప్రజలకు చల్లని మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు బచ్చు రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బి.ఎస్.ఎన్.ఎల్ ఎస్.డి.ఈ అనిల్ కుమార్, జే.ఈ సుప్రజ లు హాజరయ్యారు. తొలుత కార్యక్రమాన్ని ప్రారంభించి, ఎండ వేడిమిలో ప్రజలకు మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు గరికపాటి సాంబశివరావు, దండమూడి సీతారామస్వామి, సయ్యద్ మహబూబ్ అలీ, మెరుగుమాల బ్రహ్మయ్య, చిన్నం గంగాధరరావు, పుట్టి సతీష్ బాబు, అంగడాల సతీష్, తమ్మినేని రామ్మోహనరావు, కొల్లాబత్తుల రామకృష్ణ, సముద్రాల వెంకటేశ్వరరావు, ఎన్. శేషు కుమార్, ఎస్.కె. సుభాని తదితరులు ఉన్నారు.

**గుడివాడ ప్రగతి వారి ఆధ్వర్యంలో.. :** శనివారం ఉదయం లైన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ ప్రగతి వారి ఆధ్వర్యంలో 12వ రోజు ఉషోదయ స్కూల్ టి. తిరుపతి రెడ్డి వితరణతో ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండ్ లో ఉచిత కూలింగ్ వాటర్ చలివేంద్రం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాదల సురేష్, సెక్రటరీ పామర్తి కేశవ రావు, ఉపద్రష్ట రాంబాబు, ఆర్. మురళధర్, టి. తిరుపతి రెడ్డి, వీ. వీర శేఖర్, మల్లంపల్లి వెంకటరావు, ఊరిటి రామారావు మరియు కట్ట రవీంద్ర తదితరులు హాజరయ్యారు.

# ఎస్వీఎంసీ జీ.డి.ఏ ఏ.పి అధ్యక్షులుగా డాక్టర్ సుబ్బారావు



**తిరుపతి,మే 2 (వార్తాప్రభ) :** ఎస్వీ వైద్య కళాశాలలో గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ (జీ.డి.ఏ ఏ.పీ) తిరుపతి యూనిట్ అధ్యక్షుడిగా ప్రముఖ పల్మనాలజిస్టు, రుయా ఆసుపత్రి పల్మనాలజీ విభాగాధిపతి డాక్టర్ సుబ్బారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జరిగిన ఈ ఎన్నికలు వైద్య వర్గాల్లో విశేష ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఎస్వీ వైద్య కళాశాలలోని కమ్యూనిటీ మెడిసిన్ విభాగం లెక్చరర్ గ్యాలరీలో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలకు విజయవాడ ఎస్.ఎం.సి. ఆసుపత్రి న్యూరో సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ బాబి శ్యామ్ కుమార్ కేంద్ర పరిశీలకుడిగా వ్యవహరించగా, ఎస్వీ వైద్య కళాశాల జనరల్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ డబ్ల్యూ. సుధాకర్ రిటర్నింగ్ అధికారిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఈ సందర్భంగా జీడీఏపీ తిరుపతి యూనిట్ నూతన కార్యవర్గాన్ని కూడా ప్రకటించారు. ఎస్వీఎంసీ జీడీఏపి అధ్య క్షులుగా డాక్టర్ సుబ్బారావు, కార్యదర్శిగా డాక్టర్ మల్లికార్జున్, కోశాధికారిగా డాక్టర్ ఎం.ఏ. హరి బాబు, ఉపాధ్యక్షులుగా డాక్టర్ సాధన, డాక్టర్ జోస్నాదేవి ఎన్నికయ్యారు. సంయుక్త కార్యదర్శులుగా డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ బెనర్జీ, డాక్టర్ పరమేశ్వరి బాబు, డాక్టర్ శ్రీనివాస్ యాదవ్ ఎంపికయ్యారు. జనరల్ కౌన్సిల్ సభ్యులుగా డాక్టర్ రమేష్ చంద్ర, డాక్టర్ సునీల్ కుమార్, డాక్టర్ మధుసూదన్ రావు ఎన్నిక కాగా, కార్యనిర్వాహక సభ్యులుగా డాక్టర్ భువనేశ్వరి, డాక్టర్ రవిశంకర్, డాక్టర్ మురళీధర్, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ భరత్, డాక్టర్ చిరిమల, డాక్టర్ జయసూర్య, డాక్టర్ రమేష్ కుమార్ ఎన్నికయ్యారు. తరువాత నూతన కార్యవర్గం నియామక పత్రాలను ఎస్వీ వైద్య కళాశాల ప్రిన్సిపల్ మరియు అదనపు వైద్య విద్య సంచాలకులు డాక్టర్ రవి ప్రభుకు, అలాగే రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మనోహర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. డాక్టర్స్ అసోసియేషన్ అభివృద్ధికి అన్ని విధాల శ్రమిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ వైద్య కళాశాల వైద్య అధ్యాపకులు, సిబ్బంది మరియు ఇతరులు పాల్గొన్నారు.

# కవుడ అభివృద్ధికి కృషి – చైర్ పర్సన్ తలాటం సత్య



**కాకినాడ,మే 2 (వార్తాప్రభ) :** కాకినాడ అర్బన్ అభివృద్ధి మండలి (కవుడ) చైర్మన్గా తనను ఎంపిక చేయడం పట్ల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు కందుల దుర్గేష్, నాదెండ్ల మనోహర్, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ తోట సుధీర్, జనసేన పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని కవుడ చైర్మన్గా ఎంపికైన తలాటం నాగ వెంకట సత్యనారాయణ (సత్య) ధన్యవాదాలు తెలిపారు. తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనని ఆయన పేర్కొన్నారు. శనివారం మెయిన్ రోడ్లో ఉన్న ఆయన కార్యాలయంలో విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సత్య మాట్లాడుతూ కవుడ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఒకరోజు బిల్డర్లతో సమావేశమయ్యి దానిని అభివృద్ధి చేసి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు చేపడతానన్నారు. మంత్రులు, ప్రజాప్రతినిధుల వారి సమయాన్ని తీసుకుని త్వరలో భారీ ఎత్తున ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహి స్తానన్నారు. తనపై కొందరు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకుంటానని వెల్లడించారు. అందరి సహకారంతో కవుడ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని సత్య చెప్పారు.

# పదో తరగతి ఫలితాల్లో చరిత్ర సృష్టించిన సర్ సివి రామన్ స్కూల్





**అమలాపురం,మే 2 (వార్తాప్రభ) :** పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో అమలాపురం సర్ సివి రామన్ స్కూల్ విద్యార్థులు మరోసారి సత్తా చాటి చరిత్ర సృష్టించారు. 29 ఏళ్లుగా పదో తరగతి ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణతతో దూసుకుపోతున్నట్టు పాఠశాల కరస్పాండెంట్ రవణం వేణుగోపాలరావు శనివారం జరిగిన సమావేశంలో వెల్లడించారు. ఏటా 70 శాతం పైబడి విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించిన ఘనత సర్ సివి రామన్ స్కూల్ కు దక్కుతుందన్నారు. ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో అమలాపురంతో పాటు భీమవరం బ్రాంచ్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారన్నారు. భీమవరం సర్ సివి రామన్ స్కూల్ కు చెందిన విద్యార్థి కే ఎన్ ఎస్ యశ్వంత్ 585 మార్కులు సాధించాడు. అమలాపురం స్కూలుకు చెందిన కేడీఎన్ శరణ్య 583, ఎస్.కె మైమునా 583, జె.ధీరజ్ 581,కె.యశ్వంత్ 581,పి.కీర్తి 580 మార్కులు సాధించారు. భీమవరం బ్రాంచికి చెందిన ఎం. కార్తిక 582 మార్కులు,సిహెచ్. గాయత్రి 581 మార్కులు సాధించినట్టు కరస్పాండెంట్ వేణుగోపాలరావు తెలిపారు. రవణం రాంబాబు స్థాపించిన సర్ సివి రామన్ స్కూల్ ఆరంభం నుంచి చదువుతోపాటు క్రీడలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. సర్ సివి రామన్ స్కూల్లో చదువుకున్న విద్యార్థులు ఎందరో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు శాస్త్రవేత్తలుగా వైద్యులుగా మరెన్నో ఉన్నత ఉద్యోగాలు చేస్తున్నారని వివరించారు. భవిష్యత్తులో ఇదే వరవడి కొనసాగిస్తామని చెప్పారు. సమావేశంలో ప్రిన్సిపల్ బి.కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

# 28 ఏళ్ల నిరంతర విద్యాసేవ: విమల టీచర్ పదవీవిరమణ



**నూజివీడు,మే 2 (వార్తాప్రభ) :** మండలంలోని రామాయమ్మారావు పేట ఎం.పి.యుపి పాఠశాలలో ఉపాధ్యాయునిగా సేవలందించిన దోమతోటి విమల ఏప్రిల్ 30న పదవీవిరమణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమెను ఘనంగా సత్కరించారు. 1998లో గోపవరం పాఠశాలలో విమల తన ఉపాధ్యాయ వృత్తిని ప్రారంభించారు. ఆ తర్వాత వి.ఎల్. పురం, బాపులపాడు, తేలప్రోలు, మీర్జాపురం ప్రాంతాల్లో పనిచేసి, చివరగా రామాయమ్మారావు పేటలో పదవీవిరమణ పొందారు. తన 28 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ, పట్టుదలతో విద్యార్థుల భవిష్యత్తు కోసం శ్రమించారు. ఆటలు, పాటలు మరియు అభినయం ద్వారా విద్యార్థులకు క్లిష్టమైన విషయాలను సైతం సులభంగా అర్థమయ్యేలా బోధించేవారు. పేద విద్యార్థుల పట్ల ఎంతో ఉదారత చూపిస్తూ, సొంత ఖర్చులతో పుస్తకాలు, పెన్నులు అందజేస్తూ విద్యార్థులకు అండగా నిలిచేవారు. ఎంతో నిరాడంబరంగా ఉంటూ, ఎందరో విద్యార్థులను ఉన్నత స్థానాలకు చేర్చిన ఘనత ఆమెకు దక్కింది. ఆమె భర్త మెడబలిమి రాజు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పిల్లలందరినీ ఉన్నత చదువులు చదివించి, ప్రయోజకులుగా తీర్చిదిద్దిన ఆదర్శ దంపతులుగా వీరు గుర్తింపు పొందారు. ఉత్తమ ఉపాధ్యాయురాలిగా, అభినయ గేయాలు పాడటంలో విమల సిద్ధహస్తులు. పదవీవిరమణ సందర్భంగా ఆమెను పుష్పగుచ్చం, మెమెంటో అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. రిటైర్మెంట్ అనంతరం కూడా పేద విద్యార్థుల కోసం తనవంతు ఆర్థిక సహాయం అందిస్తానని విమల ప్రకటించడం గమనార్హం. ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ వ్యాయామ ఉపాధ్యాయుల ఇన్ చార్జి పి. రవీంద్ర, రిటైర్డ్ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు బొడ్డుకోళ్ళ సుదర్శనం, పుట్టి ప్రసాదరావు, ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొని విమల ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.

# వడదెబ్బ తగలకుండా డా. శ్రీ కృష్ణ ఆధ్వర్యంలో హోమియో మందు పంపిణీ



**నందివాడ/గుడివాడ,మే 2 (వార్తాప్రభ) :** నందివాడ మండలం, పోలుకొండ గ్రామంలో బలరామసేన ఆధ్వర్యంలో డాక్టర్ కరేటి యాదవ్ ఆధ్వర్యంలో వెయ్యి మందికి మజ్జిగ పంపిణీ,. వడదెబ్బ తగలకుండా ముందస్తు జాగ్రత్తగా అందరికీ హోమియో మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా అఖిల భారత యాదవ మహా సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీ కృష్ణ మాట్లాడుతూ నేడు ప్రకృతిలో మార్పులు కారణంగా గాలిలో తేమశాతం తగ్గిపోయి వేడి గాలులు వల్ల వడదెబ్బ తగిలే అవకాశం ఉంది కావున మాత్రలు వారంలో మూడుసార్లు వేసుకోవడం వల్ల ఎటువంటి వడదెబ్బ తగలదని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని పోలు కొండ యువత చేయబోయిన దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించగా, కృష్ణా జిల్లా యాదవ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు ఆర్.వి.ఎల్. నరసింహారావు, లోయ రాజేష్, గోరిపర్తి మురళి, మాజీ జడ్పిటిసి మీగడ ప్రేమ్ కుమార్, మాజీ సర్పంచ్ బోయిన శ్రీనివాస్ తదితరులు ఈ పంపిణీ కార్యక్రమంలో పాలుపంచుకోవడం జరిగింది.

# ఎస్టీయు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విజేతలకు నగదు అందజేత



**గుడివాడ,మే 2 (వార్తాప్రభ) :** శనివారం స్థానిక ఏకేటిపి మునిసిపల్ బాలికోన్నత పాఠశాలలో ఎస్.టి.యు. శాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి ఫలితాల్లో జిల్లా స్థాయిలో 592 మార్కులతో ప్రథమ స్థానం, 590 మార్కులతో తృతీయ స్థానం సాధించిన వట్టెం అక్షిత, షేక్ జాస్మిన్‌లకు అభినందన సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఇరువురు విద్యార్థులకు దుశ్శాలువలతో సత్కరించి ట్రావెల్ బ్యాగ్స్, ఫోల్డర్ ఫైళ్లు బహుకరించి జిల్లా ప్రథమ ర్యాంకర్ వట్టెం అక్షితను అభినందిస్తూ ఆ పాఠశాల సోషల్ ఉపాధ్యాయిని అనురాధ పద్మశ్రీ రూ. 10,000/–లు, ఎస్.టి.యు. పట్టణ శాఖ గౌరవాధ్యక్షులు పి.వి. సత్యనారాయణ రెండో ర్యాంకర్ షేక్ జాస్మిన్‌ను అభినందిస్తూ రూ.10,000/– లు, జి.నాగకమల ఇద్దరు విద్యార్థులకు రూ.5000/– లు చొప్పున మొత్తం 10,000/– అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షులు కెజె డేనియల్, పట్టణ ప్రధాన కార్యదర్శి పరసా శ్రీను, ఎమ్. ప్రమీలరాణి, వై. శ్రీనివాసరావు, కె. శివనాగేశ్వరి, పి.వి.ఎన్.డి. ప్రసాద్, పి. ప్రకాశబాబు, డి. విజయకుమార్, టి. నాగ మణి, ఎన్. రాజేష్, బి. నాగశ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వితంతువులకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం..

**–లీగల్ సెల్ అధ్యక్షుడు బడుగు భాస్కర్ జోగేష్**



**అమలాపురం,మే 2 (వార్తాప్రభ) :** భర్తను కోల్పోయిన మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వితంతు పింఛన్లను పంపిణీ చేయటం జరుగుతుందని పి.గన్నవరం నియోజక వర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు బడుగు భాస్కర్ జోగేష్ అన్నారు. మండలం లోని వెలువలపల్లి గ్రామంలో భర్తను కోల్పోయిన పేరూరి పల్లాలమ్మ కు శనివారం వితంతు పింఛన్ అందచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మృతిని వైద్య ఖర్చుల నిమిత్తం సుమారు లక్ష రూపాయలు అందచేసిన విషయం గుర్తు చేశారు. బాధిత కుటుంబాలకు బాసటగా నిలవటంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా గ్రామ శాఖ అధ్యక్షుడు చింతా వనుములు రావు, ప్రధాన కార్యదర్శి బడుగు వెంకటేష్ ,మాజీ సర్పంచ్ అందే సత్యనారాయణ,బూత్ కమిటీ కన్వీనర్ నిల్లా సూర్యనారాయణ,జిల్లా నాగలింగం, గ్రామ పోలీసు కె.ఎస్.ఎన్.పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుండి హజరత్ సయ్యద్ షా మీరా హుస్సేని (ర అ)వారి ఉర్సు మహోత్సవములు



**నందిగామ,మే 2 (వార్తాప్రభ) :** హజరత్ సయ్యద్ షా మిరా హుస్సేన్ (ర.అ) వారి 269వ ఉరుసు మహోత్సవములు సోమ, మంగళవారములలో జరుగునని దర్గా ముజావర్ కమిటీ సభ్యులు శనివారం తెలిపారు. స్థానిక జుమ్మా మసీద్ (పెద్ద మసీదు) ఆవరణలో కొలువై ఉన్న "హజరత్ సయ్యద్ షా మీరా హుస్సేని రహమతుల్లా అలై వారి 269 ఉత్సవములు ఈనెల 4 5వ తేదీలలో ఘనంగా జరుగుతాయని ముజావర్ కమిటీ సభ్యులు తెలిపారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా గల దివంగత ఆర్టీసీ బస్సు డ్రైవర్ షేక్ గౌసుల్లా ఇంటి వద్ద నుంచి హజరత్ వారి గంధ మహోత్సవం మేళతాళాలతో భారీ లైటింగ్ సెట్టింగ్లతో అత్యంత వైభవితంగా భక్తుల సందర్శనం కొరకు పట్టణ వీధులలో ఊరేగింపుతో దర్గా షరీఫ్ కు చేరుకుంటుందని ముజావర్లు పేర్కొన్నారు. యావన్మంది హజరత్ వారి భక్తులు కులమతాలు అతీతంగా హజ్రత్ వారి ఆశీస్సులు పొందగలరని వారు ప్రకటనలో స్పష్టం. కోరారు.

